

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 10 | జూలై | 2025 | పేజీలు : 21


# వన మహోత్సవానికి సన్నద్ధం



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 09, మేజర్ న్యూస్:** వన మహోత్సవానికి ఉమ్మడి జిల్లా అధికారులు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి లక్ష్యం 191.77 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా అధికారులు వృక్ష సంపద ను పెంచేందుకు కసరత్తు ప్రారంభించారు. వివిధ శాఖలకు ప్రభుత్వం లక్ష్యం విధించింది. గతే డాది పెట్టుకున్న లక్ష్యాలు, వాటి అచీవ్ మెంట్ ఆధారంగా లెక్కలు వేసుకొని ప్రభుత్వం లక్ష్యం విధించింది. నిర్దేశించిన లక్ష్య సాధనకు అధికారులు దిశా నిర్దేశం చేశారు. గత ఏడాదిలో పెట్టుకున్న లక్ష్యంలో మిగతా 2లో..

**ఉమ్మడి లక్ష్యం 191.77 లక్షల మొక్కలు**

**వన మహోత్సవంలో ఇంటింటికి 6 మొక్కలు ఇచ్చేలా ఏర్పాట్లు**



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**



ములుగు, సూర్య ప్రతినిధి, జులై 9 (మేజర్ న్యూస్): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత మిగతా 7లో..

## ముద్రా, జ్వాలామాలినీ గా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

**14వ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు**

**నేడు శాకంబరి విశ్వరూప దర్శనంలో అమ్మవారు**

**విస్తృత ఏర్పాట్లు చేసిన యంత్రాంగం**



2లో



# వైద్యం వికటించి వ్యక్తి మృతి

**సుప్రీత హాస్పిటల్ లో శృతి మించిన వైద్యం**

**అనుభవం లేని డాక్టర్లు ఆగమవుతున్న రోగులు**

**పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు**

**డాక్టర్ ఓవర్ డోస్ ఇంజక్షన్ ఇచ్చి మృతికి కారకుడు అయ్యాడని బంధువుల ఆరోపణ**

**హాస్పిటల్ యాజమాన్యం పై , డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బాధితులు**

2లో

# యూరియా కోసం రైతులు పట్టణాల కు పరుగు

**పనులు మానుకొని ఆధార్ పట్టాదారు పాసుబుక్కుతో పట్టణాల్లో పడిగాపులు**

**కొందరు వ్యాపారస్తులు యూరియాకు పొటాష్ కాంప్లెక్స్ లింకు**





## ముద్రా, జ్వాలామాలినీ గా దర్శనమిచ్చిన

# శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శాకాంబరి నవరాత్ర మహోత్సవాలు బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం ఐదు గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట తిథి మండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమా న్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని 'ముద్రా' గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని 'జ్వాలామాలినీ' గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ముదం లాతీతి ముద్రా చతుర్దశి తిథికి అధి దేవతయైన అమ్మవారి విభూతి భద్రకాళీ అమ్మవారి భక్తులకు సంతోషాన్ని ప్రసాదిస్తుంది. మనిషికి కోరిన కోర్కెలు నెరవేరినప్పుడు సంతోషం కలుగుతుంది. అంటే ఆ అమ్మవారు భద్రకాళి అమ్మవారి యొక్క భక్తుల కోరిన కోర్కెలను నెరవేర్చి అమితమైన సంతోషాన్ని కలిగిస్తుంది ,కాబట్టి శాస్త్రములు అట్టి అమ్మవారిని ముద్రా కీర్తించాయన్నారు. నేడు శ్రీ భద్రకాళీ అమ్మవారి శాకంబరి విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు భక్తులకు దర్శనం ఉండునని అధికారులు తెలిపారు.

## యూరియా కోసం రైతులు పట్టణాల కు పరుగు



నడి కూడ జులై 10 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలంలోని వివిధ గ్రామాల రైతులు గ్రామాలలో స్థానికంగా ఉన్న ఎరువులు పురుగుమందుల దుకాణాల్లో యూరియా బస్తాలు స్టాక్ లేకపోవడంతో గ్రామాలలో ఉండే ఆగ్రోస్ కేంద్రాలకు పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో ప్రాథమిక సహకార సంఘం మాదారం ఆధ్వర్యంలో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయమే రైతులు పట్టాదారు పాసు బుక్కు ఆధార్ కార్డ్ జిరాక్స్ లతో బయలుదేరి వెళుతున్నారు. అయితే ఒక రైతు పేరా మూడు బస్తాల యూరియా మాత్రమే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. తాము పండించిన పత్తి చెట్లకు అవసరమైన యూరియా లేకపోవడంతో పంటలను కాపాడుకునేందుకు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని కొందరు వ్యాపారస్తులు యూరియా బస్తా అమ్మేందుకు కాంప్లెక్స్ లేదా ఫాటోస్ ఇతర గుళికలను లింకు పెట్టి అమ్ముతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు విదిలేని పరిస్థితిలో కాంప్లెక్స్ ఎరువులు ఇప్పుడు అవసరం లేకున్నప్పటికీ వేలకొలది డబ్బులు చెల్లించి కొనుగోలు చేయవలసిన పరిస్థితి నెలకొంది.

# వన మహోత్సవానికి సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి..

నాలుగు జిల్లాల్లో 100 శాతం కంటే ఎక్కువగా మొక్కలు నాటారు. ఇందులో వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాలు ఉన్నాయి.

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ప్రజలను చైతన్యం చేస్తు న్నారు. పంపిణీ చేసిన మొక్కల లెక్కలను పక్కాగా నమోదు చేసేలా ప్లాన్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు, హాస్టల్స్ , స్కూళ్లు, లైబ్రరిలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పశు వైద్య కేంద్రాలు , ప్రభుత్వ భవనా లు, రైతు వేదికలు, అంగన్ వాడీ కేంద్రాల్లో తప్పని సరిగా మొక్కలు నాటాలని నిర్ణయించారు. అయితే ఈ ఏడాది మే చివరి వారంలోనే వర్షాలు ప్రారంభం అ య్యాయి. దీంతో సమృద్ధిగా వర్షాలు పడతాయని అంతా భావించారు. ఈ మేరకు అధికార యంత్రాంగం కూడా వర్షాలు కురిసిన సమయంలో మొక్కలు నాటితే బాగుంటుందన్న అభిప్రాయంలో ముందస్తుగానే జూన్ మాసంలోనే మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారు. ఇంతలోనే జూన్ మాసంలో దాదాపు అన్ని మండలాల్లో లోటు వర్షపాతమే నమోదైంది. దీంతో మొక్కలు నాటేందుకు వెనుకడుగు వేశారు. ఈ నెల నుంచి వర్షాలు కురియడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా



సోమ వారం నుండి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో అధికారులు ప్రభత్వం నిర్ధేశించిన లక్ష్యా న్ని చేరుకునేలా కసరత్తు ప్రారంభించారు.

# వైద్యం వికటించి వ్యక్తి మృతి

తొర్రూరు జూలై 9 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన టీచర్స్ కాలనీ సమీపంలో సుప్రీత హాస్పిటల్, మేనేజ్మెంట్ రాజారాం, డాక్టర్ వెంకన్న నాయకులు హాస్పిటల్ ను నిర్వహిస్తున్నారు. బుధవారం కొడకండ్ల మండలం కేంద్రం జనగామ జిల్లా కు చెందిన పొన్నం పాండు రంగయ్య అనే వ్యక్తి స్వల్ప జ్వరంతో కడుపునొప్పి రావడంతో తొర్రూరు పట్టణ కేంద్రంలోని సుప్రీత



హాస్పిటల్ లో అడ్మిట్ అయి వైద్యం చేయించుకున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ ఓవర్ డోస్ ఇంజక్షన్ 6 నుంచి 7 ఇంజక్షన్లు ఇవ్వడంతో వ్యక్తి ఆయాసానికి గురై మృతి చెందాడని మృతుడి భార్య బంధువులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఉన్న ప్రైవేటు హాస్పిటల్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, నకిలీ వైద్యులతో వైద్యం చేపిస్తూ సామాన్యుల ప్రాణాలను గాలిలో కలపడం పరిపాటిగా మారిపోయింది. గతంలో కూడా హాస్పిటల్ లో ఆరుగురికి పైననే



రోగులు ఇక్కడ మృత్యువాత పడ్డారని ఆరోపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్న డిఎం అండ్ హెచ్ ఓ ప్రవేట్ హాస్పిటల్ దందాకు కొమ్ముకాస్తూ చేతివాటాలకి పరిమితమై పోయాడని వివిధ పార్టీ నాయకులు,స్థానికులు ఆరోపిస్తున్నారు. చరవాణి ద్వారా సంఘటన వివరాలు మహబూబాబాద్ డిఎం హెచ్ ఓ రవి రాథోడ్ కు సమాచారం అందించి నప్పటికీ నిర్లక్ష్య ధోరణితో మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తుంది. హాస్పటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సుప్రీత్ హాస్పిటల్ సీజ్ చేసి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు డిమాండ్ చేశారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో ఘటన స్థలానికి తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ చేరుకున్నారు.







# కాట్రపల్లి లో క్షుద్ర పూజల కలకలం

## భయాందోళనలో గ్రామస్తులు

రాయపర్తి జులై 9 (మేజర్ న్యూస్ సూర్య) : ఆధునిక కంప్యూటర్ కాలం లోనూ మూఢనమ్మకాలు గ్రామీణ ప్రాంత ప్రజల అమాయకత్వాలను ఆసరా గా చేసుకుంటున్నా మోసగాళ్లు క్షుద్ర పూజలు, బాణామతులు, చేతబడుల పేరుతో ప్రజలను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు తాజాగా మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కాట్రపల్లి-మొరిపిరాల ప్రధాన రోడ్డు మార్గంలోని గొల్లవానికుంట సమీపంలో ఉన్న బెల్లి ఎల్లయ్య పశువుల కొట్టంలో గుర్తుతెలియని అగంతకులు క్షుద్ర పూజలకు పాల్పడ్డారు. మంగళవారం సాయంత్రం బాధిత రైతు ఎల్లయ్య తన పశువులను కొట్టంలో కట్టేసి ఇంటికి చేరుకున్నాడు. సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత అగంతకులు





పశువుల పాకలో మట్టి బొమ్మను తయారుచేసి పసుపు కుంకుమ బుక్కగు లాలు నిమ్మకాయలతో ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం తెల్లవారు జామున పశువుల కొట్టం వద్దకు చేరుకున్న ఎల్లయ్య దొడ్లో జరిగిన తతం గాన్ని చూసి హతాశుడయ్యాడు. పశువుల కొట్టంలో క్షుద్ర పూజలు జరిగిన విషయం గ్రామంలో దావానంల వ్యాపించడంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి చూశారు. కాగా గ్రామంలోని ఈ మధ్యకాలంలో ప్రధాన కూడళ్లలో ప్రతి ఆదివారం, గురువారం, బుధవారం కొబ్బరికాయలు, నిమ్మకా యలు, జీడిగింజలు, గవ్వలు, పసుపు కుంకుమలు, పాత దుస్తులు వేస్తూ క్షుద్ర పూజలు చేస్తూ ఉన్నారు దీంతో అటుగా వెళుతున్న ప్రజలు, ప్రయాణికులు భయాందోళలనకు గురవుతున్నారు. గ్రామాలలోని సీసీ కెమెరాలు లేకపోవడంతో ఇట్టి సంఘటనలు అధికమవుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు గ్రామంలో పోలీస్ ఉన్నతాధికారులు పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు



### నేడు సాయిబాబా దేవాలయంలో

# గురు పౌర్ణమి వేడుకలు

### మహా అన్నదానం

### ముఖ్యఅతిథులుగా హాజరుకానున్న

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు



గణపురం, రూరల్ జూలై 09 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ సహిత సాయి బాబా దేవాలయంలో నేడు గురువారం గురు పౌర్ణమి వేడు కలు నిర్వహించనున్నారు ఉద యం ప్రభాత సేవ కాగడ హారతి ఉ 6:00 గంటలకు శ్రీసాయినాథునికి మంగళస్నా నం- సంస్థానపూజ. మహాన్యా స పూర్వక ఏకాదశి, రుద్రాభిషే కము, అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చనలుమధ్యాహ్నం 12 గంటలకు ఆరగింపు మధ్యాహ్న హారతి, తీర్ధప్రసాద వితరణ మద్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ.సాయంత్రం 6:15సంధ్య హారతి 8:45గలకు శేజ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. గురు పౌర్ణమి వేడుకలకు ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మా దంపతులు హాజరుకానున్నట్లు అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



భూపాలపల్లి రూరల్ జూలై 09 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడడానికి నిరసనగా ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో బుధవారం సింగరేణి వ్యాప్తంగా జరిగిన ఒక్కరోజు సమ్మె నిర్వహించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఐఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతేల్లి మధుకర్ రెడ్డి నాయకత్వం లో యూత్ వింగ్ భూపాలపల్లి ఆధ్వర్యంలో నాలుగు కోడ్ లను రద్దు చేయాలనీ వివిధ మైన్స్ గేట్ ల ముందు నల్ల బ్యాడ్జ్ లు పెట్టుకొని నిరసన తెలిపారు. యూత్ వింగ్ కన్వీనర్ కుసుమ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు ఆరుముల్ల రాజు హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో యూత్ వింగ్ నాయకులు కస్తూరి సాయి ప్రసాద్, గిలపారపు క్రాంతి కుమార్, రాజేష్,రమేష్, రాజ్ కుమార్, వినోద్, శరత్,మహేష్ రామ్ కుమార్ ల తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

### నాలుగు లేబర్ కోడ్ లను

## రద్దు చేయాలని నిరసన



గణపురం, రూరల్ జూలై 09 మేజర్ న్యూస్ సూర్య: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బుధవారం గణపురం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం. జిల్లా కార్యదర్శి ప్రీతీ, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరసన కార్యక్రమా లతో దిగిరాకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గణపురం మండల శాఖ కార్యదర్శి . రవి, మల్లేష్ మునీర్ పాషా,, కర్క. రాజమౌళి, శ్రీదేవి, విజయ, అనూష,, రమా, ఆశ వర్కర్లు రమా, సాఫియా,, విజయ, శోభ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

### జాన్ పాకలో అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్



గీసుగొండ జులై 09 మేజర్ న్యూస్ (సూర్య): 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాకలో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.బుధవారం వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధి జాన్ పాక లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గల్లీలలో నూతనంగా ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ లు వేణు,అర్జున్,జాన్ పాక గ్రామ బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు ఎండీ.ఆరిఫ్,బోనాల.రమేష్,సుభాష్, జమిల్ తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ నూతన తహసిల్దార్ గా రాణి



నడికుడ జులై 10 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండల నూతన తహసిల్దారుగా బుధవారం పి. రాణి పదవి బాధ్యతలు చేపట్టారు. నడికూడ మండల తాహసిల్దారుగా పనిచేసిన రవీందర్ రెడ్డి బదిలీపై అవడంతో ఆమె పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఆమె గతంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తాహసిల్దార్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో ఎలక్షన్ సమయంలో ఇల్లంతకుంట తాహసిల్దార్ గా వెళ్లి బాధ్యతలు చేసిన అనంతరం ఎలక్షన్స్ అయిపోగానే హనుమకొండ కలెక్టర్ ఆఫీసులో రిపోర్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నడికూడ మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. నూతన తాహసిల్దార్ రాణి కి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పూల బోకెతో శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలను చేపట్టాలి

**ఇసుక రవాణా, లోడింగ్ కి ఎక్కువ ఛార్జ్ చేస్తే చర్యలు తప్పవు**

**గ్రామాల్లో శానిటేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**







స్టేషన్ ఘనపూర్, జులై 09,మేజర్ న్యూస్ (సూర్య):ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలను చేపట్టాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.బుధవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలో హౌసింగ్ పీడీ మాతృ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.ఇంటి నిర్మాణం పనితీరు గురించి ఇసుక,సిమెంట్, కంకర ఎక్కడి నుంచి తెచ్చారు ఎంతకు తెచ్చారు అని లబ్ధిదారున్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇసుక, కంకర, స్టీల్ పేరుతో లబ్ధిదారుల దగ్గర నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటి నిర్మాణాలకు సరిపోను ఇసుక స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి, తాటికొండ రీచులలో సమృద్ధిగా ఉందని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు.ఇసుక లోడింగ్,రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ విషయం లో వారి నుండి అధిక మొత్తం వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దశల వారీగా పూర్తి చేసుకున్న నిర్మాణాలకు ప్రతీ సోమవారం లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు.ఇసుకను వేగవంతంగా లబ్ధిదారునికి అందించేందుకు కూపన్స్ విధానము అమలుపరుస్తున్నామని తెలిపారు. మరింత వేగవంతం చేసేందుకు మొబైల్ ద్వారా కూడా కూపన్ లు ఇచ్చేవిధంగా వెసులుబాటు కల్పిస్తామన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ హౌసింగ్ పీడీ, తాసిల్దార్, ఎంపీడీవో అధికారులతో వివిధ అంశాల పైన కలెక్టర్ రివ్యూ చేసి పలు సూచనలు ఇచ్చారు.మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలాసిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షణ చేయించాలన్నారు.మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్ రెంట్,ప్రాపర్టీ టాక్స్, హాస్పిటల్,రెస్టారెంట్, తదితర కమర్షియల్ రెంట్,వాటర్ టాక్స్ లక్ష్యానికి తగ్గట్టు వసూలు కావాలన్నారు.ఇందుకోసం టీమ్స్ వేయాలని గ్రామాల్లోశానిటేషన్ కి మొట్ట మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ లో ఏమైన సమస్య లు ఉన్నాయా,మల్టి పర్పస్ వర్కర్ లు పనితీరు గురించి అడిగి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఇప్పగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ముందుగా ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో ఎంతమంది డెలివరీలు అయ్యారు ఇంకా ఎంతమంది ఉన్నారు ఇంకా డెలివరీ కానీ వారిని కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి అయ్యే విధంగా చూడాలని సూచించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ లో బాగంగాఎంతమంది టిబి పేషేంట్లను గుర్తించారు ఎన్ని ఎక్సేరేలు తీశారు అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోనే గ్రామాల్లోని ప్రజలకు టిబి పై అవగాహన కల్పించాలని రోగులను గుర్తించాలని తెలిపారు.ఆసుపత్రిలో రోగులకు సంబంధించిన మందులను పరిశీలించి సిబ్బంది పూర్తి స్థాయిలో ఉందా అని డాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, హౌసింగ్ పీడి మాతృ నాయక్,ఏఈ వేల్పుల అఖిల, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ,ఏఈ వంశీకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ సందీప్,శ్రీనివాస్,సుమలత,డాక్టర్ ప్రణీత,ప్రదానోపాధ్యాయుడు రఘుజీ,ఆపరేటర్లు తిరుపతి,అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అనధికారిక లే ఔట్ లు తొలగించాలి



## నగర మేయర్ గుండు సుధారాణి

## మూనిసిపల్ స్థలాలను రక్షించాలి

వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించండి

వరంగల్ టౌన్, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా పరిధి లోని అనధికారిక లే ఔట్ లను గుర్తించి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ చాంబర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో అనధికారిక లే ఔట్ లు ప్లాట్ లను కొనుగోలు చేయకూడదని వీటి పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించడానికి టౌన్ ప్లానింగ్ విభాగం వివిధ సామాజిక మాధ్యమాలు, కరపత్రాలు, ఫ్లెక్సీ ల ద్వారా అవగాహన కలిగించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ కి చెందిన ఓపెన్ ప్లాట్లు కాంపౌండ్ వాల్ లేని మున్సిపల్ స్థలాలు, పార్కు లు , బల్దియా కు చెందిన ప్రాపర్టీలని సూచించే విధంగా బోర్డు లు ఏర్పాటు చేయాలని, గ్రీన్ ఏరియా కు సంబంధించిన ప్రాపర్టీ ని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలన్నారు. బల్దియా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి లో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అనధికార లేఅవుట్ లు, ముందస్తుగా గుర్తించాలని, వర్షాకాలం నేపధ్యం లో నగర వ్యాప్తం గా ఉన్న శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి వారికి నోటీసులు అందించి ప్రాణ, ధన నష్టం కలుగ కుండా ఖాళీ చేయించాలని తెలిపారు. అపార్ట్మెంట్ లలో గల సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు లేకుండా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీనివాస్ రెడ్డి, రజిత, యెర్షాద్, ప్రశాంత్ తోపాటు టిపిఎస్ లు, టి పి బి ఓ లు పాల్గొన్నారు.

## కళాశాలలో త్వరితంగా మౌలిక వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





గీసుకొండ, జూలై09, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మౌలిక సదుపాయాలు, చేపట్టుటకు ప్రతిపాదించిన మరమత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి వాతావరణంలో విద్య బోధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులకు రూ.1.36 కోట్ల నిధులు మంజూరు కాగా, అందులో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 8.2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆయా పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కళాశాలలో విద్యార్థులకు గణితం సైన్స్, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులను చదువులో రాణించటానికి ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, టిజీ ఈడబ్ల్యూఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ మురళీకృష్ణ, తహసిల్దార్ రియాజోద్దీన్ , ప్రిన్సిపల్ శోభా దేవి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువగా ఇంకుడు గుంతల నిర్మాణాలు

## క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఇంకుడు గుంతను నిర్మించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

## 3620 నిర్మాణాలు పూర్తి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి నీటి బొట్టు వృధాగా పోకుండా భద్రంగా ఉండేలా అలాగే భూగర్భ జలాలను సంరక్షించాలన్న సంకల్పానికి అనుగుణంగా జిల్లా అధికారులు విశేషంగా కృషి చేశారని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. క్యాంప్ ఆఫీస్ ఆవరణలో




బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఇంకుడు గుంత ను నిర్మించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా మన నీరు లో భాగంగా జిల్లాలో 5000 నిర్మాణాలను లక్ష్యంగా పెట్టుకున్నామని దీనికి వివిధ శాఖల అధికారులు కృతనిశ్చయంతో పని చేశారన్నారు. ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే 3620 నిర్మాణాలను పూర్తి చేయడం అభినంద నీయమన్నారు . చాలా శ్రమించి గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న రాళ్లను, సిమెంట్ దిబ్బలను సేకరించి ఇంకుడు గుంతలను నిర్మించడం పూర్తి చేశారన్నారు. కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్క శాఖ



అధికారులను, వారి సిబ్బందిని అభినందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వర్షపు నీరు వృధాగా పోకుండా భూమి లోకి ఇంకెలా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. అధికారులు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే వివిధ సంక్షేమ పథకాల జిల్లాను ముందంజలో నడిపేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ వసంత, ఇంచార్జ్ కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,అదనపు డి ఆర్ డి ఏ లు, డీపీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## వెంకటాపురం మండలంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



వెంకటాపురంనూగూరు జూలై 9 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెచేయడం జరిగింది ముందుగా శివాలయం దగ్గర నుంచి సి ఐ టి యు కార్మికులు ప్రదర్శన చేశారు ,అంబేద్కర్ సెంటర్ నందు సిఐటియు మండల కార్యదర్శి కట్ల చారి అద్యక్షతన జరిగిన సభకు సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి .సాంబశివ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ దేశంలోఅధికారంలో ఉన్న బిజెపి పార్టీ నిరంకుశ, చట్టాలను చేస్తూ కార్మికులు హక్కులను కాలరాస్తు కార్మికులను దోపిడీ చేస్తు వారి శ్రమను దోసుకుంటుందని అన్నారు, కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు, భవిష్యత్ లో కార్మికులు పోరాటాలు చేసి వారి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు, ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శ వాసు,జిల్లా కమిటి సభ్యులు కుమ్మరి శ్రీను సిఐటియు నాయకులు ఎన్ వి.రమణ,సడాలు, రత్నకుమారి,ప్రేమకుమారి,శ్రీను,తదితరులు పాల్గోన్నారు

# బీజేపీ నిరంకుశ విధానాలను వ్యతిరేకించండి

## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

## సమ్మెకు సిఐటియు, టిఏజిఎస్ ఎస్ ఎఫ్ ఐ మద్దతు

కన్నాయిగూడెం, జులై 09(మేజర్ న్యూస్ సూర్య): దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు కన్నాయిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం



జరిగింది.అనంతరం తహసీల్దార్ యం. డి సర్వర్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టి, ఏ,జి,ఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జెర దామోదర్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



టి, ఎల్ రవి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు.దేశంలో 29 కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు.నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్పొరేట్ అనుకూల విధానాలు అనుసరిస్తుందని



ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానం తీసుకువచ్చిందని కనీస వేతన చట్టం సవరించి రోజుకు 178 రూపాయలతో సగటు మనిషి జీవించాలని అనడం ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు లేకుండా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం (టి,ఎ,జి,ఎస్) మండల నాయకులు కోరం చిరంజీవి,ఆశ,అంగన్వాడీ,కార్మికులు పార్వతి, సమ్మక్క ,నాగలక్ష్మి,నలభై మంది ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి పథకంపై కళాజాత

### కళాకారుడు గిద్దె రామ నరసయ్య

తొర్రూర్ జూలై 9 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సారధ్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక సారధి కళాకారులచే ఇందిరా మహిళా శక్తి పథకం పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కళాజాత కార్యక్రమం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నిర్వహించడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా కళాకారుడు గిద్దె రామ నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి, మహిళా సాధికారతను పెంపొందించాలని భావనతో మహిళలకు ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా ఎదగడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింద న్నారు. మహిళలు సమాజంలో ఎక్కడ ఆర్థికంగా ఎదుగుతారో అక్కడ గౌరవంగా తలెత్తుకొని బతకడానికి వీలుంటుందని మహిళలను గౌరవించి చోట దేవతలు కూడా కొలువై ఉంటారని నానుడి ఉందని ఆయన పేర్కొన్నారు. కావున ప్రతి కుటుంబం కూడా మహిళలను ప్రోత్సహించి మహిళా సహధికారత సంఘాల్లో సభ్యులుగా ఉండి, ఆర్థికంగా ఎదిగి అటు కుటుంబానికి ఇటు సమాజ శ్రేయస్సుకు దోహదపడాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మెరుగు రవీందర్ గౌడ్, కొలిశెట్టి సత్యనారాయణ దర్శనాల యుగంధర్ భిక్కి యాదయ్య మునికుంట్ల ఐరేష్ కుమార్ బోడ పరమేష్ పందుల భిక్షపతి కొదుమూరి కీర్తి రాజ్యలక్ష్మి డాంగి రోజా తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తాం

### లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి 8 సబ్ స్టేషన్ లు మంజూరు

### విద్యుత్ ఎస్ ఈ విజేందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జూలై 9, మేజర్ న్యూస్ (సూర్య): వినియో గదారులకు మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో 8 సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని, పను లు ముమ్మరంగా జరుగు తున్నాయని పి. విజేందర్ రెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తు న్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని సమర్థవం తంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు పొడవాటి ఫీడర్లు ఉండవని,ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు. ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు.నిరంతరం



పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో స్కాడా అను సంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

## మంత్రిని గజమాలతో

## సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తాడ్వాయి జూలై 09మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్లో బుధవారం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మంత్రి సీతక్క,నూతన మార్కెట్ చైర్ పర్సన్ రేగా కళ్యాణి గజమాలతో ఘనంగా సన్మానించారు. ముందుగా మంత్రి సీతక్క జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ములుగు మార్కెట్ చైర్మన్ గా రేగ కళ్యాణి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మంత్రి సీతక్కను రేగ కళ్యాణి గజమాలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్,మాజీ సర్పంచ్ సునీల్ దొర, బ్లాక్ మండల అధ్యక్షుడు ముజాఫర్, మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య కలిసి ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఖాజీపేట మార్కెట్ బాల సముద్రం

### ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో సందర్శన

కాజీపేట, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య: ఖాజీపేట మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ నగర పరిధి లోని ఖాజీపేట మార్కెట్, బాల సముద్రం ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల మీద వ్యాపారాలు నిర్వహించడం వల్ల వినియోగదారులు మార్కెట్ లోకి రావడంలేదని కాజీపేట మార్కెట్ కు సంబంధించి స్థానిక మార్కెట్ దారులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రోడ్డు మీద కూరగాయలు అమ్మే వారిని మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించుకునేలా చూడాలన్నారు. ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్ లు ఓపెన్ చేసి మటన్ చికెన్ విక్రయించే దుకాణాలను అక్కడే వ్యాపారాలు నిర్వహించేలా చేస్తూ మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాలని, కూరగాయల మార్కెట్ యందు పోలీసు, పట్టణ ప్రణాళిక విభాగం ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో స్ట్రీమ్ లైన్ చేసి వీధి వ్యాపారులకు ఉపాధి అందేలా చూడాలని తెలిపారు. స్లాటర్ హౌస్ చిన్నగా ఉందని ఇందుకు కావలసిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం ఉంటే నూతన వధశాల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. బాలసముద్రంలోని కోకో పిట్ యూనిట్ ను పరిశీలించిన కమిషనర్ నిర్వహణ బాగుందని కొబ్బరి బొండాల వ్యర్థాలు ఎక్కువగా పేరుకు పోయి ఉన్నాయని వేగవంతంగా ప్రాసెసింగ్ చేసే నిల్వ లేకుండా



చూడాలని పేర్కొన్నారు. ఈ యూనిట్ కార్పొరేషన్ కు మోడల్ గా నిలుస్తుందని 50 కిలో గ్రాము ల బల్క్ వేస్ట్ జనరేటర్ ను కమిషనర్ పరిశీలించారు . వర్మీ కంపోస్ట్ యూనిట్ చాలా బాగుందని దీనిని మరింత బలోపేతం చేయడానికి మరో షెడ్ ను ఏర్పాటు చేసి సామర్థ్యాన్ని పెంచాలని ఈ ఈ ని ఆదేశించారు. బయో మిథనైజేషన్ ప్లాంటుకు మరమత్తులు చేపట్టి పునరుద్ధరించాలని అలా కాని పక్షంలో ఇదే ప్రాంతం లో నూతన బయో మిథనైజేషన్ ప్లాంటు ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని, విండ్రో కాంపోస్టు యూనిట్ ఉన్న ప్రాంతంలో నీరు చేరుతుందని దానిని అరికట్టడానికి అక్కడ మొరం వేసి అరికట్టి బలోపేతం చేయాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమం లో సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి , వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాలరావు, ఈ ఈ రవి కుమార్ ,డి ఈ సారంగం, ఏ ఈ లు రాగి శ్రీకాంత్ మేనక, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

పాఠశాలలో ఇన్ఫోసిస్ సంస్థచే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. తాను కూడా ప్రాథమిక, ఉన్నత విద్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు చదువుకున్నానని ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ యందు ఉండి, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పి హెచ్ డి పూర్తి చేశానని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డు కాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు. అత్యంత పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించానని రాజకీయ రంగంలో రాణిస్తున్నా నంటే తను అభ్యసించిన చదువు ఉన్నత విద్యా తనకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యను పెంపొందించుకొని ఉత్తమ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంత్రి తెలిపారు. అనంతరం పాఠశాలలో ఆరు లక్షల నిధులతో మూడు టాయిలెట్ బ్లాకుల నిర్మాణ పనులను మంత్రి సీతక్క, కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి చంద్రకళ, సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుల్లపల్లి




సాంబయ్య, డిఎస్ఓ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మొక్కజొన్న పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణీ



కన్నాయిగూడెం, జులై 09 మేజర్ న్యూస్ సూర్య: కన్నాయిగూడెం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులకి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు సింజెంట మరియు హైటెక్ కంపెనీలకు సంబందించిన 19లక్షల రూపాయలను 82మంది రైతులకు కన్నాయిగూడెం వ్యవసాయ అధికారి ముంజ మహేష్ ఆధ్వర్యంలో రైతులకి చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కేడి పాలనలో కార్మిక చట్టాలను రక్షించుకోవాలి

### కార్మిక సంఘాల నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్, వీరన్న, లింగన్న, సాయిలు

### కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని తొర్రూరు వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ

తొర్రూరు జులై 09 మేజర్ న్యూస్ (సూర్య) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోడీ కేడి పాలనలో కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబిస్తున్న తీరును ఎం డగట్టేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలతో కార్మిక చట్టాలను పరిరక్షించు కోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, టియుసిఐ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు వెంకటాచారి, ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామచంద్రు లు






డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆల్ ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం నుండి గాంధీ సర్కిల్ మీదుగా బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తుందని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి 4 కోడ్లుగా కుదించారని విమర్శించారు. కార్మికుల సంఘం పెట్టడం సమ్మెలు చేసే అవకాశం లేకుండా చేశారని సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా పొందుపరిచారని విమర్శించారు. యాజమాన్యాలకి అనుకూలంగా 4 లేబర్ కోడులు తీసుకువచ్చారని.. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్యాన్ని తాకట్టు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు వ్యవసాయ రంగాన్ని ఇటు వ్యవసాయ అనుబంధం ఉపాధి హామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను రక్షించుకోవాలని కార్మికులందరూ సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, శ్యామ్, రామచంద్రు, కిరణ్, శ్రీరాం పుల్లయ్య, కొమ్మనబోయిన యాకయ్య, సాయిమల్లు, దొనక దర్గయ్య, తిమ్మిడి రవి, గూడెల్లి ఎల్లయ్య, మంగళపల్లి మల్లయ్య, మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మహేందర్, బిక్షపతి, రామస్వామి, హెచ్ యాకయ్య, ధరావత్ బిక్షపతి, సాయిలు, ఊడుగుల లింగయ్య లేక మల్లయ్య, కొండ సుధాకర్, ప్రభాకర్, శ్యాంసుందర్, పల్లె వెంకటేష్, ఇసంపల్లి యాకన్న, మంగళపల్లి నాగరాజు, మధు, పందుల మహేష్, కొండా రాము, అంగన్వాడీలు శైలజ, పద్మ, సురేఖ, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మౌలిక వసతుల కల్పనకు సూక్ష్మ ప్రణాళిక నివేదికను అందజేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

### నిర్మాణ పనులు, ఆయా విభాగాల కేటాయింపు పై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

వరంగల్, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ఆయా క్లినికల్ విభాగాల్లో వసతుల కేటాయింపునకు సంబంధించిన వివరాలతో కూడిన సూక్ష్మ ప్రణాళిక నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోనిసమావేశపు హాలులోవైద్యాధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశమై నిర్మాణ పనులను, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ రేడియా



లజీ పాథాలజీ ఫోరెన్సిక్, ఆనిస్థీషియా బయో కెమిస్ట్రీ ఫారెన్సిక్ మెడిసిన్, తదితర క్లినికల్ విభాగాలకు భవనాలలో కేటాయించిన అంతస్తుల వారిగా గదులు, ఇతర విభాగాల ఏర్పాటు కొరకు కావలసిన గదులు, సంబంధిత



క్లినికల్ విభాగాల కు అవసరమగు మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ భవనంలో ప్రాథమికంగా కేటాయించిన ఆసుపత్రిలోని వివిధ అంతస్తులలో వివిధ విభాగాల వైద్యాధి కారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో అంతస్తుల వారిగా ఆయా క్లినికల్ విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించి సమర్థ వంతంగా నిర్వహించుటకు కావలసిన సదుపాయాల గురించి సూక్ష్మ ప్రణాళిక నివేదికను సమర్పిచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ వివిధ క్లినికల్ విభాగాల కేటాయింపునకు కావలసిన అంశాలను తెలియజేస్తూ సూక్ష్మ ప్రణాళికను



సిద్ధం చేసి ఉంచాలని ఆయా శాఖాధిపతులకు సూచించారు. త్వరగా సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసినట్లయితే ఆయా శాఖలకు కేటాయించాల్సిన వనరులు, వసతులు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ పరికరాలను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలన్నారు. దీనికితోడుగా అవసరమగు కొత్త పరికరాలు సంబంధిత శాఖ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏ అంతస్తులో ఏయే విభాగాల్లో వసతులు ఉండాలో ఆ సూక్ష్మ ప్రణాళికలో ఉండాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నివేదించే సూక్ష్మ ప్రణాళిక గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంజిఎం సుపరింటెండెంట్ కిశోర్, ఎల్ అండ్ టి అధికారి శరవరన్, జిల్లా ఆర్ అండ్ బి. అధికారి రాజేందర్, టీఎస్ ఎంఐడిసి డీఈ, ఆర్ఎంవోలు, వివిధ విభాగాల వైద్య శాఖాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఇందిరా మహిళా శక్తి పథకాలకు

## విస్తృత ప్రచారం కల్పించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరా మహిళా శక్తి పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఇందిర మహిళా శక్తి పథకాల ప్రచారం కొరకు ఏర్పాటుచేసిన వాహనానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం తో ప్రభుత్వం అందించనున్న తోడ్పాటుతో ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలను చేపట్టి సాధికారిత సాధించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలు సంఘాలు గా ఏర్పడి బస్సులు, పెట్రోల్ బంకు వంటి వ్యాపార రంగాలలో ముందడుగు వేశారని, సాధికారిత దిశగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మహిళలు తలు చుకుంటే సాధించనది ఏమీ లేదని తోడ్పాటు అందిస్తే తప్పకుండా రాని స్తారనేది ప్రభుత్వ ఉద్దేశంగా తెలిపారు. సమాచారాన్ని గ్రామ ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించేందుకు ఈ ప్రచార కార్యక్రమా లను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పల్లవి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు.

---

# 5381.87 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య, ప్రాధాన్యత రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించుటకు చిత్తశు ద్ధితో పనిచేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరే ట్లోని కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకు మేనేజర్లు, వివిధ బ్యాంకు కంట్రోలర్స్ తో బ్యాంకు రుణాల వివరాలు, బ్యాంకు లింకేజీ ప్రభుత్వ పథకాలపై డిసిసి డిఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ౘ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025– 26 వార్షిక సంవత్సరానికి 5381. 87 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళికలను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ నిర్ణయనికి అనుగుణంగా మహిళా స్వయం సంఘాలకు రుణాలను అధిక మొత్తంలో అందించాలని కలెక్టర్ కోరారు. మత్స్య కారుల సహకార సంఘా లకు రుణాలను పెంచాలని తెలిపారు. పశు పెంపకం, చేనేత రంగాలకు కూడా రుణ మంజూరు కావాలన్నారు. పీఎం కూసుమ్, ఇం దిర మహిళా శక్తి పథకాల అమలు కు బ్యాంకర్ లు సహకరించా లన్నారు . జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024 – 25 ప్రకారం వివిధ రంగాలలో 4569. 48 కోట్లు లక్ష్యం కాగా 386 0.44 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి 3477.70 లక్ష్యం కాగా అందులో 2658.67 కోట్ల రూపాయలు,





పంట రుణల లక్ష్యం 1840.07 కోట్ల లో 1538.75 కోట్లు మంజూరు చేశామన్నారు. మహిళా సంఘాల రుణాల లక్ష్యం 476.47 కోట్లు కాగా...అంతకి మించి 528.72 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వార్షిక ప్రణాళిక 2025 26 కు సంబంధించి 5381.87 కోట్లు కేటాయించగా పంటల రుణాలు 2482.11 కోట్లు, మొత్తం వ్యవసాయ రుణాలు 3811.67 కోట్లు, ప్రాధాన్య త రంగానికి 4535.72 కోట్ల రూపాయలు,అప్రాధన్యత రంగానికి 846.15 కోట్లు కేటాయించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ వసంత, మూర్తి , ఆర్.బి.ఐ ఏజీఎం చేతన్, నాబార్డ్ ఏజీఎం, డిఎఓ రామారావు వివిధ బ్యాంక్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కదిలిన కార్మిక కదనరంగం

**కొనసాగిన కార్మిక సంఘాల భారత్ బంద్**

**బందులో పాల్గొన్న పలు కార్మిక సంఘాలు**

**మండల వ్యాప్తంగా కేంద్రానికి వ్యతిరేకంగా ఆందోళనలు**

**నిలిచిన బస్సులు, ఇతర వాహనాలు**

**డిమాండ్లు పరిష్కరించే దాకా ఆందోళనలు**

**ఆగవంటున్న కార్మిక సంఘాలు**

**కేంద్ర విధానాలతో కార్మికులు నష్టపోతున్నారని ఆరోపణలు**

కార్మికులు తమ హక్కుల కోసం పోరుబాట పట్టారు. అనేక పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక సంక్షేమ చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడులను తీసుకురావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్, పెట్టుబడిదారుల ధనార్జన కోసం కార్మికులు సంక్షేమాన్ని విస్మరించడం పట్ల మండిపడుతున్నారు. 8 గంటల పని హక్కుల కోసం మరోసారి ఉద్యమాలకు సిద్ధమయ్యారు. కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతన్న వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కార్మికులు సమ్మె చేశారు. పది కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మండల పరిధిలోని ఒక్కరోజు సమ్మె ను జయప్రదం చేసేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు కథనరంగంలోకి దూకామన్నారు.







చెన్నారావుపేట, జులై 9, మేజర్ న్యూస్ సూర్య : కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామి కాంగ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు కేంద్ర కార్మిక సంఘాలు , స్వతంత్ర సమాఖ్యలు , వివిధ సంఘాలు దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి, ఈ నేపథ్యంలో బుధవారం మండల పరిధిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సార్వత్రిక సమ్మెకు సిపిఎం, సిపిఐ సంపూర్ణ మద్దతును తెలిపాయి. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు పరికి మధుకర్, పత్తి అనంతరెడ్డి మాట్లాడుతూ. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని కుట్రలను తిప్పికొడుదామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా తెచ్చిన కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ.. కార్మిక సంఘాలు ఇవ్వాళ పిలుపునిచ్చిన దేశవ్యాప్త సర్వత్రిక కార్మిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాసే కొత్త కార్మిక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులు కేంద్ర ప్రభుత్వ ఎదుట కొన్ని డిమాండ్లను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రధానంగా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా 17 డిమాండ్లను నెరవేర్చాలని, 10 గంటల పని దినాలకు అనుమతినిచ్చిన తెలంగాణ షాప్స్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 1988 లోని సెక్షన్ 16, 17 సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 282ను రద్దు చేయాలని కోరారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేయాలని, రూ 26 వేలను కనీస వేతనంగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీ కరణను విరమించుకోవాలని అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రయోజనాలతో పాటు జేఏసీ కార్మిక హక్కులను కాపాడటమే సిపిఎం, సిపిఐ తమ ప్రధాన డిమాండ్అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎదురబోయిన సాంబయ్య, గర్నపెల్లి రాజు, అరిగేల రాజు, ఎదురబోయిన పాణి, బాపట్ల వీరస్వామి, పులి రవీందర్, గట్టు కుమార్ స్వామి, సూరబోయిన మల్లయ్య, నవీన్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నూతన మార్కెట్ చైర్ పర్సన్



తాడ్వాయి జూలై 09మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదినం సందర్భంగా ములుగు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బుధవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సీతక్క ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా ఉద్యమ నాయకురాలిగా సీతక్క పోరాటం ప్రతి మహిళలకు ఆదర్శమని ఆదివాసి బిడ్డగా ఎదిగిన విధానం మన అందరికీ ఆదర్శం కొమరం భీం బాటలోనే ఆమె సాగించిన మార్గమే నాకు ఆదర్శం అంటూ భావోద్వేగంగా తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సీతక్క ఆశీర్వాదాలు తీసుకొని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో నాకు పదవిని ఇచ్చినందుకు ఆమెకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలి

స్టేషన్ ఘనపూర్, జులై 09,మేజర్ న్యూస్(సూర్య): దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు బుధవారం కార్మికుల మహా ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభను ఉద్దేశిస్తూ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు స్వాతంత్రం పూర్వం నుండి అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించు కున్నటువంటి ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఉద్యోగుల రాజ్య భీమ చట్టం (ఈఎస్ఐ ), ఎంప్లాయిస్ ప్రోవిడెంట్ ఫండ్ (పిఎఫ్ ), గ్రాండ్ డ్యూటీ చెల్లింపుల చట్టం, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ సెస్ చట్టం, వర్కింగ్ జర్నలిస్ట్ వేతన రేట్ల నిర్ధారణ చట్టం, మోటర్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల చట్టం లతోపాటు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. పని గంటలను 8గంటల నుండి 12 గంటలకు పెంచడం కార్మికులను శ్రమ దోపిడీ చేయడమేనన్నారు. దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రజల, కార్మికుల, రైతుల, సబ్బండ వర్గాల హక్కులను హరించి వేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడుదారుల కొమ్ము కాస్తుందని ఆరోపించారు. పెట్టుబడుదారుల మెప్పు కోసమే మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను తయారు చేసిందని అన్నారు. 2016 నుండి అమల్లోకి వచ్చిన 7వ పే కమిషన్ పే స్కేలు ప్రకారం కార్మికులకు 26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలని కార్మికుల న్యాయపరమైనటువంటి డిమాండ్లను నెరవేర్చాల్సిన




బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి అడుగులకు మడుగులొత్తే విధంగా వ్యవహరిస్తూ పని గంటలను 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ చేసినటువంటి జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు నీల శ్రీనివాస్, బోసు రాజేంద్ర ప్రసాద్, రావుల జగన్నాథం, కొడేపాక శ్రీనివాస్, అమరాజపు బాబు, గాద సామి, కత్తుల రాజు, సోమయ్య, ఐలయ్య, మోహన్, మంద మహేందర్, పద్మాకర్, శ్రీకాంత్, రామచంద్ర, వెలిశాల రాజు, కిష్టయ్య, కుమార్, కొమురయ్య, శ్రీనివాస్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు

# 4 లేబర్ కోడ్ లు తెస్తే కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది

## కేంద్ర ప్రభుత్వం ఆలోచన వెనక్కి తీసుకోవాలి

## కేటీపీపిలో సార్వత్రిక సమ్మెలో భాగంగా ఇంజనీర్లు, ఉద్యోగుల, కార్మికులనిరసన



గణపురం రూరల్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య: 4 లేబర్ కోడ్ లు తెస్తే కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని ఇంజనీర్ల అసోసియేషన్ నేతలు ఉద్యోగ సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి( ఎన్ సి సి ఓ ఈ ఈ ఈ) తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీ ఏపీ ) పిలుపు మేరకు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ మెయిన్ గేటు ముందు విద్యుత్ ఇంజనీర్లు ఉద్యోగులు, కార్మికులు పనులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కేటీపీపీ లో పనిచేస్తున్న 2 వేల మంది ఉద్యోగులు కార్మికులు విధులు బహిష్కరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక్కరోజు విధులను బహిష్కరించారు. పవర్ ఎంప్లాయిస్ జేఏసీ లో మొత్తం 22 సంఘాలు నాయకులు ఉద్యోగులు నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ లో డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ని ప్రైవేటీకరణ చేసి విధివిధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాల్సిం దిగా డిమాండ్ చేశారు ఈ నిరసనలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి సర్కిల్ డివిజనల్ కార్యాలయాల్లో , జనరేటింగ్ స్టేషన్ల ముందు దాదాపు 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు పాల్గొనడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి 4 లేబర్ కోడ్స్ తీసుకువస్తే అది కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నుండి 1104 యూనియన్ 327 యూనియన్ , 1535 యూనియన్, తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీజీపిఈఏ), తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియే షన్ (టీఎస్ ఈ ఏ ఈ ఏ ), ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, బిసి అసోసియేషన్, ఓసి అసోసియేషన్, ఆర్టిషన్ జేఏసీ, అకౌంట్స్ అసోసియేషన్, కెమిస్ట్ అసోసియేషన్, -ఏఐటియుసి హెచ్ 64 తదితర సంఘాలు పాల్గొన్నాయి.



## పాత కార్మిక ఉద్యోగ చట్టాలను కొనసాగించాలి

### నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### 282 జీఓ రద్దుచేసి 8గంటల పనిదినం కొనసాగించాలి

### సిఐటియూ జిల్లా కమిటీ మెంబర్ - తోగిటి బ్రహ్మాచారి




గీసుగొండ జులై 09 మేజర్ న్యూస్ (సూర్య): కార్మిక ఉద్యోగులకు ఉపయోగపడే 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ తోగిటి బ్రహ్మాచారి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు,ఎం.సి.పి.ఐ.యు ఆధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగులు యూనియన్ బ్యాంకు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళారు.అనంతరం సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ తోగిటి బ్రహ్మాచారి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక ఉద్యోగులకు ఉపయోగపడే 29 కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకుచ్చిందని ఆరోపించారు.రోజుకు ఎనిమిది గంటలు గా ఉన్న పనిని 10 గంటలకు పెంచడం సరైంది కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సైతం రోజుకు 10 గంటలు పని,282 జీవోను తీసుకువచ్చిందని మండిపడ్డారు.ఈ పని కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడుదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలను తీసుకుచ్చిందని మండిపడ్డారు.గతంలో ఉన్న 29 కార్మిక ఉద్యోగ చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వము రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,రైతులకు గిట్టుబాటు ధర చేయాలని,లౌకిక దేశంలో బిజెపి ప్రభుత్వం మత కలహాలను సృష్టిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు.సమ్మెకు మద్దతుగా ఎంసిపిఐయు మండల కార్యదర్శి కనకం సంధ్య హాజరై మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులను ప్రభుత్వం రద్దు చేసే వరకు కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు గుండా రమేష్,రాంబాబు ,బద్రి,శ్రీనివాస్,ఎంసిపిఐయు మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,పెండ్యాల లలిత,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏబీవీపీ 77వ అవతరణ వేడుకలు

గణపురం రూరల్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 77వ అవతరణ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సాంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ పూర్వ కార్యకర్త బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ హాజరై మాట్లాడుతూ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో కేవలం ఎనిమిది మంది విద్యార్థులతో మొదలైన ఈ ఒక్క విద్యార్థి సంఘం దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో విద్యారంగ సమస్యల మీద పోరాడుతూ విద్యార్థుల పక్షాన అనేక ఉద్యమాలు చేస్తూ ఉద్యమస్తుందని తెలంగాణ ఉద్యమంలో సైతం విద్యార్థి పరిషత్ తన పోరాటాన్ని కొనసాగించిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పని చేసిన అనేక మంది కార్యకర్తలు నక్సలైట్ల చేతుల్లో హతమయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సోమనాథ, గోలి సారంగపాణి విద్యార్థులు పాల్గొన్నారు.



## కేటీఎస్ సేన నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా అరవింద్

### నియామక పత్రాన్ని అందజేసిన వీసం భరత్ రెడ్డి

గణపురం రూరల్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రవీందర్ ను భూపాలపల్లి నియోజకవర్గం కేటీఆర్ సేన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ ఆదేశాలతో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కెటిఆర్ సేన ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి అరవింద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అన్నారు. ఈ మేరకు నియమక పత్రాన్ని రవీందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లడుతూ నా ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ కి, జిఎంఆర్ఎం ట్రస్టు చైర్మన్ రాష్ట్ర నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డికి, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, చిట్యాల మండల కెటిఆర్ సేన అధ్యక్షులు తిరపతి, (ట్రిమ్స్) మాజి కౌన్సిలర్ బేతోజు భరత్ చారి, యూత్ నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్కు దరఖాస్తుల ఆహ్వానం

గణపురం రూరల్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ను ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేను సతీష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలతో మధ్యలో బడిమానేసిన వారు పదో తరగతి, ఇంటర్ ఫెయిల్ వారికి మళ్లీ చదువుకునే అవకాశం కల్పించడానికి సార్వత్రిక విద్యను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. 2025- 26 విద్యా సంవత్సరం గాను ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు జులై 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని వెల్లడించారు. ఇందు కోసం రికార్డు షీట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఇంటర్ అడ్మిషన్ కోసం పదవ తరగతి టీసీ, మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. .ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రాలకు సమానమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### ఏ ఈ ఓ శ్రీకన్య



భూపాలపల్లి రూరల్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలం రెవెన్యూ క్లస్టర్ గ్రామాలైన జంగేడు, గొర్లవీడు, వజి నేపల్లి, నేరేడుపల్లి గ్రామాల పట్టా పాస్ పుస్తకం పొందిన ప్రతి రైతు ఫార్మార్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరని వ్యవసాయ శాఖ జంగేడు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి పోతరవేణి శ్రీ కన్య తెలిపారు.వివరాల కోసం ఈ నెంబర్ 8977768745 కు ఫోన్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీం లకు అర్హులు కారని తెలిపారు. ఇంకా నమోదు చేసుకొని రైతులు రైతు గుర్తింపు కార్డులు రావని, వారు వెంటనేపట్టాదారు ఆధార్ కార్డు నెంబరు ఆధార్ కార్డు లింక్ అయినా సెల్ నెంబరుతో సంప్రదించాలన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య




వర్ధన్నపేట జులై 9 మేజర్ న్యూస్ సూర్య:నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఎనిమిది గంటల నుండి పది గంటల పని విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వివేకానంద విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు అంగన్వాడీలు, ఆశాలు వర్కర్లు, బిల్డింగ్ రంగా కార్మికులు, మున్సిపల్ కార్మికులు పలు రంగాలకు చెందిన కార్మికులు వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లి తహసిల్దార్ విజయ సాగర్ కు నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, ఎనిమిది గంటల నుండి పది గంటల పని విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ విజయ్ సాగర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. వెంటనే ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఎంతో కష్టపడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాలచట్టం, బోనస్ చట్టం, ఈపీఎఫ్,



చట్టం, ఈ ఎస్ ఐ, పెన్షన్ చట్టం, ఇన్సూరెన్సు చట్టం, కనీస వేతనాల చట్టం, బిల్డింగ్ వర్కర్స్ చట్టం ఇలా 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో నాల్గు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మిక సంక్షేమన్ని పెట్టుబడి దారులకు ఫణంగా పెట్టారని విమర్శించారు. ఈ కోడ్ లు అమలైతే రోజు వారి పనిగంటలు 8నుండీ 10 గంటలకు ఆ పైన 12గంటల వరకు పెరుగొచ్చు. దాని వలన భద్రత కరువై, అర్యోగం దెబ్బతిని ఎలాంటి సౌకర్యాలు లేక వర్కింగ్ కండిషన్ లేక అధిక సమయం పనివల్ల వచ్చే అనారోగ్యాలు, అధిక శ్రమ దోపిడీ జరిగి కార్మిక వర్గం నాశనమై పెట్టుబడిదారులు అభివృద్ధి చెందేలా కేంద్రం ఈ కోడ్ లు తెచ్చింది అని వివరించారు. ఈ నాల్గు కోడ్ లను రద్దు చేసి పోరాడి సాధించిన 29 చట్టాలను పునరుద్ధరించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నాయకులు ఎండి యాకూబ్ అలీ ఏ నర్సోజి, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు కరిమెల పద్మ, కార్యదర్శి స్వరూప మున్సిపల్ నాయకులు తుమ్మల విజయ్ కుమార్ రాధిక అమ్మి,బాబు, ఆశ లు నాగమణి రాధిక సివిల్ సప్లై హమాలీలు ఎల్లమ్మ కంటి వేణు గ్రామ పంచాయతీ వర్కర్లు గుగులోతు గోపి విజయ్ పలు రంగాల చెందిన కార్మిక నాయకులు సిబ్బంది సిఐటియు, ఏఐటియుసి, పలు కార్మిక సంఘ నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు బిల్డింగ్ కార్మికులు జిపి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



### చిట్యాల గ్రామంలో వైద్య శిబిరం

### పీహెచ్సీ వైద్యాధికారి అభినవ్

కన్నాయిగూడెం, జులై 09(మేజర్ న్యూస్ సూర్య ): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అభినవ్ అన్నారు. బుధవారం రోజున సర్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని చిట్యాల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి





52మందిని పరీక్షించగా అందులో 12మందికి రక్త పరీక్షలు చేయగా ఎవరికి కూడా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ నిర్ధారణ కాలేదని తెలిపారు. బీపీ, మరియు థైరాయిడ్ తో ఇద్దరు బాధపడుతున్నాగా వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనం ద్వారా తరలించడం జరిగింది. అలాగే గ్రామంలో ఇంటింటికీ ఫీవర్ సర్వే చేసి ఫ్రై డే, డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పరిశుభ్రత, పోషకాహార విలువలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ రవీష్,హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఫార్మసిస్ట్ శారద, ఎన్సీడీ నర్సింగ్ ఆఫీసర్ అజ్మీరీ, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాధికారి

### ఊరుగొండ ఉప్పలయ్య

గణపురం,జూలై 09 : చదువు మధ్యలో మానేసిన అభ్యర్థులకు ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు.ఓపెన్ స్కూల్ ప్రవేశాల అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోనీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివో సంఘాల సమావేశానికి వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ టెన్త్, పదవ తరగతి పూర్తి చేసిన వారు ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసేందుకు ఓపెన్ ఇంటర్ లో అడ్మిషన్ తీసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం ఓపెన్ స్కూల్ సంపుటినీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి,ఏపీఎం ఇమామ్, సీసీలు బాబా, శకుంతల,వివోఏ అధ్యక్షులు మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..!

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శంకర్

చెన్నారావుపేట, జూలై 9, మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శంకర్ అన్నారు. డి ఆర్ డి ఓ కౌసల్య దేవి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని చెన్నారావుపేట, కోనాపురం,



పాపయ్యపేట, ఖాదర్ పేట, అక్కల్చడ, భోజేరువు, జల్లి, అమీనాబాద్, లింగగిరి , ఎల్లయ్యగూడెం , తిమ్మ రాయనిపాడు గ్రామాలలో మహిళ సమైక్య, ఐకెపి ఏపిఎం ముక్కెర ఈశ్వర్ , బ్యాంకు లింకేజీ ఏపీఎం ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఉన్నత అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శంకర్ మాట్లాడుతూ. ఈ కార్యక్రమం జిల్లా స్థాయి నుంచి మొదలుకొని గ్రామస్థాయి వరకు జరపాలన్నారు. మహిళలకు ఇస్తున్న పథకాలు 1. వడ్డీ లేని రుణాలు 2. లోన్ బీమా, ప్రమాద బీమా రూ 10 లక్షల వరకు, ఇది కేవలం సంఘంలో ఉన్న సభ్యురాళ్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. డైరీ లోన్స్, కోళ్ల పెంపకం, ఇంట్నజేషన్, సంఘంలో లేని సభ్యులకు సంఘంలో చేర్పించడం, పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీ చైర్మన్గా పదవిలో, స్కూల్ యూనిఫామ్ కుట్టించడం, మహిళా శక్తి క్యాంటీన్లు, మదర్ యూనిట్ కోళ్లు కు సంబంధించిన యూనిట్స్, స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు రుణాలు పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు చేశారు. ఇందులో భాగంగా స్కూల్ మాప్స్, స్కూల్ యూనిఫామ్ కుట్టి, వివిధ రంగాలలో ప్రతిభ కరబరచిన మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రాజెక్టు



మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీఎం ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ. మహిళలందరూ తమ కాళ్లపై తామే నిలబడి, ఆర్థిక శక్తిగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కూడా ఇదేనని మహిళలందరికీ తెలియజేశారు. సమావేశంలో మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మండలంలోని వివిధ గ్రామాల మహిళలందరూ పాల్గొన్నారు. ముందుగా కార్యాలయాన్ని శుభ్రం చేసి ముగ్గులు వేశారు. అనంతరం ఆటపాటలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు సందడి చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు కట్టయ్య, మాణిక్యం, వివిధ గ్రామాల వివోఏలు, గ్రామ సంఘ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు





# కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ భారీ ర్యాలీలు

తాడ్వాయి జూలై 09మేజర్ న్యూస్ సూర్య : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆశాలు అంగన్వాడీ యూనియన్ భవనిర్మాణ కార్మిక యూనియన్ ఆధ్వర్యం లో భారీ ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను అమలు చేస్తున్నదని ఆరోపించారు.కార్మిక వర్గం పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లను తెచ్చిందని.ఈ ఏడాది మే 30న జీవో నెంబర్ 49 ని తీసుకువచ్చింది న్నారు.ఆదివాసి హక్కులను కాలరాస్తున్నదని ఆదివాసులను







వారి గ్రామాల నుండి గెంటివేసే ప్రయత్నం చేస్తున్నది నూతన అటవీక్షణ చట్టం సవరణతో గ్రామసభ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశా అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని,భవన నిర్మాణం కార్మికులకు,ప్రైవేట్ రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని,వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర పెంచాలని,విద్యుత్ ప్రవేటీకరణను ఆపాలని,ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి 200 రోజులు పనిని కల్పించి రోజుకు 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,ఆశా అంగన్వాడీ కార్యకర్తలుభవనిర్మాణ కార్మికులు,గ్రామపంచాయతీ వర్కర్లు, హమాలీలు ఆటో యూనియన్ గిరిజన సంఘం నాయకులు అలెం అశోక్, ఊకె ప్రభాకర్, దాసరి కృష్ణ అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మక్క, సరోజన,రుక్మిణి,సరిత, రేణుక,గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బండారి బుజ్జి బాబు,పురుషోత్తం రాజు,ఆశా వర్కర్ యూనియన్ నాయకులు మంకిడి రమ, పాలకుర్తి రోజా రాణి,అనిత కొంకటి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిట్టినేని శ్రీను,కాట నర్సింగరావు,ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లను గిగ్ కార్మికులలో చేర్చకుండా నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలి

## జూలై 10న వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జాతీయ స్థాయి మేధస్సు సంపత్తి హక్కుల అవగాహన కార్యక్రమం...

## కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్..




కేసముద్రం, జూలై 9:ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్‌లో జూలై 10న, ఆవిష్కరణ ను ప్రోత్సహించడం, సృజనాత్మకతను పరిరక్షించడం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించను న్నట్లు కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ విజ్ఞాన, సాంకేతిక శాఖ (డిఎస్టి), తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన సాంకేతిక మండలి (టీ ఎస్ సీ ఓ ఎస్ టీ) మద్దతుతో, ఇంటెల్లెక్చు వల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ (ఐ పి ఆర్ సెల్), ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్ ఆధ్వర్యంలో జరుగుతు న్నట్లు తెలిపారు.ఈ వర్క్‌షాప్ ముఖ్యంగా విద్యార్థులు, అధ్యాపకు లు, పరిశోధకులు, యువ ఆవిష్కారకులలో మేధస్సు సంపత్తి, హక్కుల పట్ల అవగాహన పెంపొందించడానికి ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. పేటెంట్లు, ట్రేడ్‌మార్కులు,డిజైన్లు, కాపీరైట్లు,భౌగోళిక సూచికలు వంటి అంశాలపై నిపుణుల ద్వారా ఉపన్యాసాలు, అనుభవాల మార్పిడి జరుగుతుందని,ఈ కార్యశాలలో పరిశ్రమల నుండి వచ్చిన నిపుణులు, విద్యావేత్తలు పాల్గొంటారని, పేటెంట్ దాఖలాకు సంబంధించి ప్రాక్టికల్ అవగాహనతో పాటు ఉచిత దాఖలాకు మార్గదర్శనం కూడా అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమా నికి ప్యాట్రన్ అండ్ ప్రిన్సిపాల్ డా. బైరిప్రభాకర్,ప్రభుత్వ పాలిటెక్నిక్,వరంగల్, ప్రధాన అతిథిగా ఎ. గోవర్ధన్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, సిద్దిపేట,కో–కన్వీనర్: డా. సర్వేష్ ఆర్, సంస్థాపక కార్యదర్శి పి. శ్రీనివాస్, ఈ సీ ఈ విభాగాధిపతి తోపాటు స్పెషల్ స్పీకర్స్‌సుజిత్ సహా ఫౌండర్,డా. పృథ్వీరాజ్ వల్లాలఅసిస్టెంట్ రిజిస్ట్రార్, కాకతీయ విశ్వ విద్యాలయం,డా.సర్వేష్ ఆర్, ఐపీఆర్ సెల్ కోఆర్డినేటర్,జిపిటి వరంగల్ హాజరవు తున్నట్లు తెలిపారు.పేటెంట్లు, జీ ఐ, డిజైన్లు, కాపీరైట్లకు ఉచిత దాఖలాపై సహాయం అందించబడుతుందనీ,ఈ సేవలను బి. సుజాత,పేటెంట్ ఏజెంట్ అండ్ ప్రాజెక్ట్ అసోసియేట్, టీ ఎస్ సీ ఓ ఎస్ టీ అందిస్తారని తెలిపారు. ఈ సదస్సులో అన్ని విభాగాల విద్యార్థు లు, అధ్యాపకులు పాల్గొనవచ్చని,ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదనీ,హ్యాండ్స్–ఆన్ సెషన్ల కోసం ల్యాప్‌టాప్ తీసుకురావాలని,పాల్గొన్నవారికి ఈ సర్టిఫికెట్ అందించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు.నమోదు కోసం లింక్:https://forms.gle/TaJFCZ53mCfE5paA%7 అదనపు సమాచారం కోసం:%Email: gptciprcell-wg@gmail.com%మొబైల్: 9491056452 / 9912422004 సంప్రదించాలని కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు.

## చిన్నారి నిత్యశ్రీ ని ఆశీర్వదించిన సమ్మి గౌడ్ చిలువేరు..పట్టు వస్త్రాల బహుకరణ...



కేసముద్రం, జూలై 9:కేసముద్రం మండలం, రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత,మహేష్ గౌడ్ దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక బుధవారం నిర్వహించగా గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ వేడుకలో పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు, తల్లి దండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి భగవంతుడి ఆశీస్సులతో చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి కళ్యాణ్, వెంకట్ గౌడ్, హర్యా నాయక్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.




## మండల అధ్యక్షులుసుదగాని ఉపేందర్ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నవివిధ సంఘాల కార్మికులు..

నెల్లికుదురు జూలై9 మేజర్ న్యూస్(సూర్య) కార్మిక వర్గసమస్యల పరిష్కారానికి పోరాటమేసరైన మార్గమని సిఐటియు,ఏఐటియుసి,ఐఎఫ్టియు,బి ఆర్ టియు సంఘాల నాయకులు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలోభాగంగామండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో సిఐటియు, ఏఐటీయూసీ,ఐఎఫ్టియు,బి ఆర్ టి యు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం వివిధ సంఘాల నాయకులుమాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లనువెంటనే రద్దు చేయాలని,అంగన్వాడిఆశావర్కర్లనుమున్సిపాలిటీ వర్కర్లను వివిధ రంగాలవర్కను పర్మినెంట్ చేయాలని అన్నారు.సమాన పనికి సమాన వేతనం అందజేయాలని,డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించి, జీఎస్టీ లోకి తీసుకోవాలని అన్నారు. టాక్స్,ఫిట్నెస్, ఇన్సూరెన్స్ చార్జీలు తగ్గించాలని,డ్రైవర్ లను గిగ్ కార్మికులలో చర్చ వద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఈసంపెల్లి సైదులు, ఇరుగు నాగన్న,సుధాగాని ఉపేందర్,నరేడ్ల ప్రవీణ్, తోట యాకయ్య,వీరలక్ష్మి,పద్మ,సరోజ,శ్రీదేవి, సునీత,విజయ,మంజుల, సుగుణ,మహేశ్వరి,కవిత,ఆదిలక్ష్మి,స్వరూప,బొల్లం ఎల్లయ్య,హనుమంతు, ఎల్లయ్య,సురేష్,సుభాన్,పుల్లయ్య,పాష,ఐలేష్,ఉప్పలయ్య,శ్రీను,వెంకన్న,కౌసల్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన...




కేసముద్రం, జూలై 9, దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్లో రాష్ట్ర బహుజన వామపక్షాల కార్మిక సంఘాల జేఏసీ ఏ ఐ సి టి యు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేసిన వాటిని రద్దు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయకుండా ఏమి పట్టనట్లుగా వ్యవహరిం చడం సరైంది కాదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సైతం 8 గంటల పని విధానాన్ని 10 గంటల పని విధానంగా పెంచుతూ నిర్ణయించ డాన్ని ఉపసంహరించు కోవాలని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల ఒకే విధానమును కలిగి ఉన్నాయని కంచ వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకన్న,రమణ,బోయిన సురేష్ ,బోలకొండ సూరయ్య,నేరడ వీరస్వామి,రామి,రాజు పందుల ఎల్లమ్మ పుష్ప భూలక్ష్మి, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన జర్నలిస్టు సంఘాల నాయకులు

డోర్నకల్ జూలై 09: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ పట్టణ వాస్తవ్యులు, ఖమ్మం జిల్లా కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా సేవలందించి ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన షేక్.జలీల్ పాషా గారి భౌతికాయానికి నివాళర్పించిన జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా కోశాధికారి గండి సీతరాం మరియు ఆయన మిత్ర బృందం స్వచ్చందంగా దుఖాణాలు మూసి సంతాపం తెలియజేస్తున్న మసీద్ కాంప్లెక్స్ సభ్యులు

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా టీడబ్ల్యూజేఎఫ్ సంఘిబావం తెలిపిన రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ జనగాం జిల్లా కమిటీ అధ్యక్షుడు నీల నరేష్ బాబు అధ్యక్షతన ర్యాలీకి మద్దతు




జనగాం జిల్లా ప్రతినిధి జులై 09(సూర్య):-దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ పాల్గొన్నారు ఫెడరేషన్ నాయకులు జనగాం రైల్వే స్టేషన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ జనగాం జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని కోరారు. 30కి పైగా కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల ను మనపైన బలవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది అని ధ్వజమెత్తారు .జర్నలిస్టుల హక్కులను కాలరాసేచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, ఉపాధ్యక్షులు చింతల మదు క్రిష్ణ జానకి రాము, బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, నరేష్ రంజిత్ గోవర్ధన్ , గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.ఇట్లు.నీల నరేష్ బాబు జనగాం జిల్లా అధ్యక్షులు (టిడబ్ల్యూజెఎఫ్)

## డ్రైవర్లను గిగ్ కార్మికులలో చేర్చకుండా నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలి

### మండల అధ్యక్షులుసుదగాని ఉపేందర్

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నవివిధ సంఘాల కార్మికులు.....




నెల్లికుదురు జూలై9 మేజర్ న్యూస్(సూర్య) కార్మిక వర్గసమస్యల పరిష్కారానికి పోరాటమేసరైన మార్గమని సిఐటియు,ఏఐటియుసి, ఐఎఫ్టియు,బి ఆర్ టియు సంఘాల నాయకులు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలోభాగంగామండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో సిఐటియు, ఏఐటీయూసీ,ఐఎఫ్టియు,బి ఆర్ టి యు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం వివిధ సంఘాల నాయకులుమాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లనువెంటనే రద్దు చేయాలని,అంగన్వాడిఆశావర్కర్లనుమున్సిపాలిటీ వర్కర్లను వివిధ రంగాలవర్కును పర్మినెంట్ చేయాలని అన్నారు.సమాన పనికి సమాన వేతనం అందజేయాలని,డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించి, జీఎస్టీ లోకి తీసుకోవాలని అన్నారు. టాక్స్,ఫిట్నెస్, ఇన్సూరెన్స్ చార్జీలు తగ్గించాలని,డ్రైవర్ లను గిగ్ కార్మికులలో చర్చ వద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఈసంపెల్లి సైదులు, ఇరుగు నాగన్న,సుధాగాని ఉపేందర్,నరేడ్ల ప్రవీణ్, తోట యాకయ్య, వీరలక్ష్మి,పద్మ,సరోజ,శ్రీదేవి, సునీత,విజయ,మంజుల, సుగుణ ,మహేశ్వరి,కవిత,ఆదిలక్ష్మి,స్వరూప,బొల్లం ఎల్లయ్య,హనుమంతు, ఎల్లయ్య,సురేష్,సుభాన్,పుల్లయ్య,పాష,ఐలేష్,ఉప్పలయ్య,శ్రీను,వెంకన్న,కౌసల్య,సునీత తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి.





-బయ్యారంలో కార్మిక సంఘాల నిరసన.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 9.దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డుపై కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదించారు.అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘ నాయకులు టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళ కంటి సూర్యం,సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ల్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధిని అవుట్ సోర్సింగ్ చేయడం స్థిరికర ఉపాధిని తీసుకురావడం ఆమోదైర్యం కాదని అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు. ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విత్తనాలు ఎరువులు,విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని పంటల బీమాను ప్రవేశపెట్టాలి.విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు చేయాలని విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని సంవత్సరానికి ఔ200 రోజులు ఉపాధి హామీ ఇవ్వాలని రోజుకో 600 వేతనాలు ఇవ్వాలని అన్నారు. అందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలి. ఆరోగ్య సంరక్షణకు తాగునీరు పారిశుధ్య గృహ నిర్మాణం అంశాలపై ప్రభుత్వం హామీలు ఇవ్వాలి 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి.అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం 2023 అటవీ వినియోగ చట్టాన్ని చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలి.అడవి భూముల్ని పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణ అన్నిటిని తొలగించాలి.తద్వారా అటవీ భూమిని రక్షించుకోవాలి.అలానే ఈ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజయ్య,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు జగ్గన్న లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వ రంగ కార్మికులుగా గుర్తించాలని మోడీ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూజల లచ్చయ్య, నంబూరి మధు, మోహన్, తుడుం వీరభద్రం,రామగిరి బిక్షం,తోకల వెంకన్న,భక్తుల ధనుంజయ,గుర్రం పూర్ణ,ఎస్.కె లతీఫ్,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు,హమాలీ కార్మికులు, ట్రాక్టర్ వర్కర్స్,ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి సీతక్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...



కేసముద్రం, జూలై 9: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జన్మదినం సందర్భంగా బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఎబివిపి వ్యవస్థాపక దినోత్సవం..



కేసముద్రం,జూలై 9, కేసముద్రం ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాల వద్ద నగర కార్యదర్శి, కేసముద్రం జోనల్ ఇంచార్జ్ నునావత్ గణేష్ ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిలి ముఖేష్ పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశంలో దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోని విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని భావించి, జూలై 9న 1949 లో ఏబీవీపీ స్థాపించబడిందని అన్నారు. ఏబీవీపీ అనేది సూత్రప్రాయమైన సంస్థ అని, ఇది జాతీయవాద సూత్రంపై నడుస్తుందని, జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై రాజీ పడదని, దేశవ్యాప్తం గా విద్యా రంగ సమస్యల ను పరిష్కరించడానికి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించామని ఆయన అన్నారు. ఈ జాతీయ ఉద్యమానికి మెరుగైన దిశానిర్దేశం చేయడానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఏబీవీపీలో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు భూక్య మహేష్ ,చాణిక్య,అజయ్ వరుణ్ , సాయి దత్త వొకేషనల్ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులు,పురుగు మందుల షాపుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు.

### -వ్యవసాయ అధికారి రాంజీ.





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 9.మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, తాహశీల్దార్ నాగరాజు,ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం పలు ఎరువులు పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రామచంద్రాపురం గ్రామంలో సన ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్,విత్తన షాపులకు సంబంధించిన విత్తన ఎరువుల గోదాములను పరిశీలించారు.షాపులలోని బిల్లులు,స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్,స్టాక్ బోర్డులను తనిఖీ చేశారు.ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్ అప్డేట్ చెయ్యాలని రైతులకు తప్పనిసరిగా బిల్స్ ఇవ్వాలని ఆదేశించారు.ఎరువులు,విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీలో రామచంద్రపురం ఏఈఓ అఖిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి.



కొత్తగూడ,జూలై 09 (మేజర్ న్యూస్ (సూర్య) దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమైక్య, ఐ ఎఫ్ టి యు అంగన్వాడి, ఆశ వర్కర్స్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం , అఖిల భారత రైతు సంఘం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎ ఎఫ్ టి యు, టి యు సి ఐ, టిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి కొత్తగూడ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేసి తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ శ్రీశైలం, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐఎఫ్టియు, సిపిఐ ఎంఎల్, బుర్ర ఆనంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, టి యు సి ఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులుపూనెం ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లేబర్ కోర్సును ప్రతిఘటించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్స్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమించాలని, కనీస వేతనం నెలకు 26,000 ఇచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, 8 గంటల పని దినాన్ని పరిరక్షించుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటర్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు భూక్యరామ్ సింగ్, పి వై యల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, అంగన్వాడి టీచర్, ఆయలు, సోమలక్ష్మి, సరిత, లక్ష్మి, తిరుపతమ్మ, శ్రీలత, యాకమ్మ, లక్ష్మి, సరోజన, వెంకటమ్మ, కొత్తగూడసర్కిల్ నుండి సమ్మక్క, స్వప్న, రేవతి, బుచ్చమ్మ, జయసుధ, రాధా, ఎం శ్రీలత, కే నాగమణి, కే విజయ, నీలమ్మ, శ్రీకాళ , కల్తి రమణయ్య, మల్లేష్, పూనం రవికుమార్, హైమద్ పాషా టిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ,రవి, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం






**- సమ్మె లో పాల్గొన్న హెచ్.పి.సి.ఎల్ గ్యాస్ ప్లాంట్ వర్కర్స్**

**- ఆశా కార్యకర్తలు**

**- పని వేళలను తగ్గించాలని డిమాండ్**

కమలాపూర్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య :- దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం హెచ్.పి.సి.ఎల్ గ్యాస్ ప్లాంట్ వర్కర్స్,ఆశా కార్యకర్తలు విధులు బహిష్కరించి సమ్మె లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ నాయకులు వంశీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అమ్ముతూ కార్మికుల హక్కులను నరేంద్ర మోడీ సర్కార్ కాలరాస్తుందని మండిపడ్డారు. కార్మికులు బానిసలుగా ఉండడానికే కేంద్రం 4 నల్ల చట్టాలను తీసుకువచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జీవో ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినానికి సై అంటూ కేంద్రంతో చేతులు కలపడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ఆశా వర్కర్ల కనీస వేతనం 13000 ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామే తప్ప కొత్తగా ఏమి అడగడం లేదన్నారు. ఆరోగ్య తెలంగాణ గా ఉంచడానికి ఆశా కార్యకర్తలు ఎంతగానో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, హెచ్పీసీఎల్ ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ములుగు టౌన్, జులై 9, (మేజర్ న్యూస్)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి గుండు పృథ్వి చేతుల మీదుగా ఏ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏ బీవీపీ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దేశంలో విద్యారంగ సమస్యలపై ఏ బీవీపీ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్, సుఖ్దేవ్, సావర్కర్ లాంటి మహాసుభావుల ఆశయాల కోసం ఏ బివిపి పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ, ప్రస్తుత ఏ బీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగపురం ఇందిర....



స్టేషన్ ఘనపూర్, జులై 09,మేజర్ న్యూస్(సూర్య): హైదరాబాద్ లో టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితుల గురించి, ఇందిరమ్మ ఇళ్ల విషయం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విషయమై క్లుప్తంగా టిపిసిసి అధ్యక్షునికి ఆమె వివరించారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




**- సమ్మె లో పాల్గొన్న హెచ్.పి.సి.ఎల్ గ్యాస్ ప్లాంట్ వర్కర్స్**

**- ఆశా కార్యకర్తలు**

**- పని వేళలను తగ్గించాలని డిమాండ్**

కమలాపూర్ జులై 09 మేజర్ న్యూస్ సూర్య :- దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం హెచ్.పి.సి.ఎల్ గ్యాస్ ప్లాంట్ వర్కర్స్,ఆశా కార్యకర్తలు విధులు బహిష్కరించి సమ్మె లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ నాయకులు వంశీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అమ్ముతూ కార్మికుల హక్కులను నరేంద్ర మోదీ సర్కార్ కాలరాస్తుందని మండిపడ్డారు. కార్మికులు బానిసలుగా ఉండడానికే కేంద్రం 4 నల్ల చట్టాలను తీసుకువచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జీవో ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినానికి సై అంటూ కేంద్రంతో చేతులు కలపడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ఆశా వర్కర్ల కనీస వేతనం 13000 ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామే తప్ప కొత్తగా ఏమి అడగడం లేదన్నారు. ఆరోగ్య తెలంగాణ గా ఉంచడానికి ఆశా కార్యకర్తలు ఎంతగానో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, హెచ్పీసీఎల్ ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

# ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగ కళ్యాణి ప్రమాణ స్వీకారం.



ములుగు ప్రతినిధి/తాడ్వాయి జూలై 09మేజర్ న్యూస్ సూర్య ములుగు జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా రేగ కళ్యాణి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.

ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేతృత్వంలో కళ్యాణి తో పాటు 11 మంది సభ్యులు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఇందులో డైరెక్టర్లుగా సేద సారంగం,రసపుత్ సీతారాం, కొమురం బాలయ్య ,లక్కీ వెంకన్న ,ముక్తి రామస్వామి,చెరప పగడయ్య ,పోరిక ప్రమీల ,పాలకుర్తి సమ్మయ్య ,ఆరేం వెంకన్న,ఆలోత్ దేవ్ సింగ్,పెద్ది రాజకుమార్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన రేగ కళ్యాణి మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.తాను ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు బాధ్యతగా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, ములుగు ,వెంకటాపూర్, గోవిందరావుపేట ,తాడువాయి, ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్ ,మంగపేట తదితర మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజీ పై దిగబడిన లారీ.

తాడ్వాయి, జూలై 09 (మేజర్ న్యూస్ సూర్య) మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పనులు చేస్తున్న క్రమంలో డ్రైనేజీ పై వెళ్తున్న క్రమంలో డ్రైనేజీలో దిగబడింది. దీంతో మండల ప్రజలు డ్రైనేజీ పనులు పూర్తిగా నాసిరకంగా చేశారని ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి నాణ్యతగా పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## దేశవ్యాప్త సమ్మెకు జర్నలిస్టులు సంఘీభావం



ఆత్మకూరు జులై 09, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక సమ్మెకు ఆత్మకూరు జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాల పునరుద్ధరణ తో జర్నలిస్టులు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. సంఘీ భావ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ముదిగిరి ఓదేలు (ప్రజాపక్షం), పోలు రాజేష్ (సాక్షి), సయ్యద్ వలి ( నవతెలంగాణ), కందకట్ల రాము (మన ప్రగతి),పెరుమాండ్ల శ్రీనివాస్ (సూర్య), అర్షం మధుకర్ (కదిలించే వార్త) బొడ్డు రాజేందర్ (వాస్తవం) తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల కేంద్రము లో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు.



కొత్తగూడ, జూలై 09 (మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆదివాసుల ఆడబిడ్డ సీతక్క జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకలు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్జ సారయ్య మాట్లాడుతూ మన అక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న, నిన్న ప్రతిపక్షంలో ఉన్న, నేడు అధికారంలో ఉన్న బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న నాయకురాలని,కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారని తెలియ జేశారు.ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుందని,అండగా ఉంటుందని భగవంతుని అనుగ్రహం తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి సేవలు ప్రజలకు ఆశీస్సులతో ఉండాలని మనసారా కోరుకుంటూ సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగలి, లావణ్య వెంకన్న,బానోత్ విజయ రూప్సింగ్,బిట్ల శ్రీనివాస్, పులుసం పుష్పలత శ్రీనివాస్,ఇర్ప రాజేశ్వర్, బొల్లు రమేష్, హలవత్ సాలుకే సురేష్, బుర్కా పుష్పలత నరేందర్ వెలుదండి వేణు, బోడ ఈరియా నాయక్,బోయినేని ప్రశాంత్ రెడ్డి, నోముల ప్రశాంత్ యాదవ్,వల్లపు రంజిత్, కాయితోజు ఉపేంద్ర చారి, చొప్పరి కుమార్, శ్యాంసుందర్, సిరిగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె







### ములుగు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

వెంకటాపురంనూగూరు జులై 9 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఏఐటీయూ సీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె భాగంగా కార్మిక సంఘాలు ఏకమై పిలుపుమేరకు బుధవారం నాడు ఏఐటియుసి మండల కార్యదర్శి కట్ల రాజు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించడం జరిగింది ర్యాలీలో అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ భవన నిర్మాణ కార్మికులు జిసిసి హమాలీలు అందరు పెద్ద ఎత్తున భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు అనంతరం ములుగు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనం కల్పించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని స్కీమ్ వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టీవీకే మీనా కుమారి ఎస్ పార్వతి పి అనిల్ జిల్లా నాయకులు కొరస సమ్మక్క వి అరుణ కుమారి ప్రాజెక్టు నాయకులు ఆర్ రామ సీత రాజేశ్వరి విజయలక్ష్మి చెన్నమ్మ భవన నిర్మాణ జిల్లా నాయకులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## మండల టాస్కోర్స్ అధికారులచే కల్లు పరిశీలన




### ఆత్మకూరు మండలంలోని కటాక్షపురం హౌస్ బుజుర్గ గ్రామాలలో ఉన్నటువంటి తాటి కల్లు మండువాలలో కల్లు పరిశీలన

### ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్

ఆత్మకూరు జులై 09, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా తలచిన ఆత్మకూరు మండల టాస్కోర్స్ అధికారులు సి ఐ ఆర్ సంతోష్ పరకాల ఎక్సైజ్ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి జిల్లా సి పి ఆదేశానుసారం బుధవారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ కటాక్షపూర్ గ్రామాలలో ఉన్నటువంటి తాటి కల్లు మండువాలలోని కల్లును పరిశోధన నిమిత్తం ఎక్సైజ్ ప్రయోగశాలకు ఒక్కొక్క తాటి మండువా నుండి మూడు సీసాల చొప్పున నమూనాలను పరిశోధన నిమిత్తం ప్రయోగశాలకు పంపిస్తున్నట్లు స్థానిక సీఐ ఆ ర్ సంతోష్ తెలిపారు. నమూనా పరిశోధనల లో తేడా వచ్చినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ నుండి ఎస్సై కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

# మరిపెడలో ఎన్ఐఏ సోదాలు

## - భూక్య తండాలో తనిఖీలు..

- ఎక్స్ ప్లోజివ్స్ కేసులో నిందితుడితో సంబంధాలపై ఆరా
- సుమారు 3గంటల పాటు సోదాలు
- తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు కొనసాగిన విచారణ



మరిపెడ,జూలై 09,మేజర్ న్యూస్(సూర్య):ఎక్స్ ప్లోజివ్స్ కేసులో పట్టుబడిన నిందితుడితో సంబంధాలు ఉన్నాయన్న సమాచారంతో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్య తండాలోని ఓ వ్యక్తి ఇంట్లో ఎన్ఐఏ(నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) బృందం సోదాలు నిర్వహించింది. బుధవారం తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు స్థానిక పోలీసులతో తండాకు చేరుకున్న బృందం సుమారు 3 గంటల పాటు ఇంట్లో సోదాలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని నిందితుడితో ఉన్న సంబంధాల గురించి ఆరా తీశారు.అనంతరం అనుమానితుడిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి వీడియో కెమెరాలతో రాత్రి వరకు విచారణ జరిపారు. పట్టుబడిన నిందితుడికి పేలుడు పదార్థాలను ఈ ప్రాంతం నుంచే ఇచ్చినట్లు సమాచారం ఉందని ఎక్స్ ప్లోజివ్స్ ఎక్కడి నుంచి వచ్చాయన్న విషయంపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.అందులో భాగంగా స్థానికంగా జిలిటిన్ స్టిక్స్ వ్యాపారం నిర్వహించే వ్యక్తులను సైతం విచారణకు పిలిచి సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. అయితే సదరు నిందితుడు గతంలో మిర్చి తోటలు ఏరేందుకు కూలీలను ఈ ప్రాంతానికి పంపేవాడని,అదే క్రమంలో భూక్యతండాకు చెందిన వ్యక్తితో పరిచయం ఏర్పడగా,క్రమంగా వస్తూ పోతూ ఉండటంతో ఫోన్లో తరచూ సంభాషణలు జరిగినట్లు తెలుస్తోంది. ఆ పరిచయంతోనే క్వారీల్లో, వ్యవసాయక్షేత్రాల్లో, బావుల్లో బండలను పేల్చేందుకు ఉపేయోగించే ఎక్స్ ప్లోజివ్స్ ను తండాకు చెందిన అనుమానితుడు నిందితుడికి కొన్నేళ్ల క్రితం విక్రయించినట్లు ఎన్ఐఏ వద్ద ఆధారాలు ఉన్నట్లు సమాచారం

## 3 వ డివిజన్ లో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



ఎనమాముల జూలై09, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ 3 వ డివిజన్ పైడిపల్లి గ్రామం లో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఆదివాసీ మహిళ అయిన సీతక్క బుల్లెట్ నుండి బ్యాలెట్ వరకు ఎదిగిన తీరును కొనియాడారు. కార్యక్రమంలో పైడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అభిషేకంగారీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఇ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణకర్, జన్ను సుధాకర్, జన్ను యుగంధర్, జన్ను సురేందర్, జన్ను జాసన్ యువజన నాయకులు గొల్లపల్లి రాము,బురం మనోహర్, పరికి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఉపముఖ్యమంత్రికి, ఐదుగురు మంత్రులకు సిగ్గనిపించడం లేదా....



**మానుకోట మండలానికి ప్రకటించిన 100 కోట్లు కేసిఆర్, కేటీఆర్ ఇచ్చినవి....**

**అప్పటి మంత్రిగా నేను, ఎమ్మెల్యే గా శంకర్ నాయక్ తెచ్చినవే 99 కోట్లు....**

**పాత శిలపలాకాలకు, పాత పనులకు కొత్త రంగులు...**

**సంబరపడిపోవడానికి.. మీకు సిగ్గనిపించడం లేదా....**

**ఆ శాపనార్థాలు... దొంగ ఏడుపులేంటి... సీతక్క...**

**ములుగును అభివృద్ధి చేసింది మేము...**

**విలేకరుల సమావేశంలో మాజీమంత్రి సత్యవతిరాథోడ్.**

మహబూబాబాద్ జులై 9 మేజర్ న్యూస్ (సూర్య)మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ బుధవారం మహబూబాబాద్ లోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ సహాయ, సహకారాలతో మహబూబాబాద్ మండలానికి 99 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను మంజూరు చేయించింది మంత్రిగా తాను, ఎమ్మెల్యేగా బానోత్ శంకర్ నాయక్ అని అన్నారు. అభివృద్ధి అంటే పాత పనులకు,పాత శిలాఫలకాలకు కొత్తగా రంగులు వేయడం కాదని, మానుకోట పై తమ మార్కు ఎప్పుడూ ఉంటుందని, మహబూబాబాద్ అభివృద్ధి కోసం కొత్త కలెక్టర్ ఆఫీస్, మహబూబాబాద్ ను జిల్లాగా మార్చింది, మహబూబాబాద్ కు మెడికల్ కళాశాల,ఎస్పీ ఆఫీసు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనని అభివృద్ధి పనులు చేశామని అన్నారు. జిల్లాలో విద్యాలయాలు, గురుకులాలను తెచ్చిందే అప్పటి తమ ప్రభుత్వం ని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇందిరమ్మ ఇండ్ల పేర్లు చెబుతూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ వాళ్లు ఇప్పటివరకు ఎన్ని ఇండ్లకు డబ్బులు మంజూరు చేశారో చెప్పాలన్నారు. భూభారతీ తో రైతులకు న్యాయం చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమంది భూ సమస్యలకు పరిష్కారం చూపారా అని ప్రశ్నించారు. తెలంగాణ చరిత్రలో మానుకోటకు ఒక పేజీ ఉందన్నారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చి సంవత్సరం నర కాలమైన, మేము వేసిన రోడ్లలో 10 శాతం రోడ్లు వేశారన్న తాను దేనికైనా సిద్ధమని సవాలు చేశారు. కొరివి మండలంలోని కొత్తూరు గ్రామంను ఆదర్శ గ్రామంగా ప్రకటించి ఇంతవరకు ఆ గ్రామం వైపు కన్నెత్తి చూడని ప్రభుత్వం అని ఎద్దేవ చేశారు.కేసముద్రం ను మున్సిపాలిటీగా తెచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వ మేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై ఒక్క వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేస్తే బి ఆర్ ఎస్ ప్రభుత్వం 22 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు. ప్రతి ఆడబిడ్డకు 2500 ఇస్తామన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క దొంగ ఏడుపులు ఏడుస్తూ, ఆదివాసి బిడ్డనని చెప్తూ శాపనర్థాలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. వరంగల్ జిల్లా ఆడబిడ్డగా గౌరవిస్తానని, తానే ములుగు ను అభివృద్ధి చేశానంటే ఊరుకునేది లేదన్నారు. ములుగు ను జిల్లాగా మార్చింది తమ ప్రభుత్వం అని, ములుగు కు కలెక్టరేట్ను,టిజిఎస్ ఆర్టీసీ డిపోను మంజూరు చేయించింది తానేనని, ములుగును మున్సిపాలిటీ గా తీసుకొచ్చింది, ఎటూర్ నాగారం ను రెవెన్యూ డివిజన్ గా చేసింది, ఏటూర్ నాగారంకు ఫైర్ స్టేషన్ నుతెచ్చింది తానేనని అన్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేయించింది, రామప్ప కోటగుళ్ళను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. నెత్తి మీద మూటలతో తిరిగిన నువ్వు ఎవరిని బాగు చేసావో అందరికీ తెలుసు అన్నారు. నువ్వు ములుగు కు కాదు రాష్ట్రానికి మంత్రివని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులే రాష్ట్ర మంత్రుల,ఎమ్మెల్యేల పనితీరు మార్చుకోవాలంటున్నారన్నారు. ఇప్పటికైనా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ లు గత ప్రభుత్వంలో మహబూబాబాద్ కు మంజూరు చేసిన హార్టికల్చర్ యూనివర్సిటీకి, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలకు భావన నిర్మాణం కోసం స్థలాన్ని, డబ్బులను మంజూరు చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బిందు, మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ రంజిత్, జిల్లా నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ నాయక్, తెళ్ళ శ్రీనివాస్, యాళ్ల మురళీధర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలి



**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు**

**కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘీభావం**

**హనుమకొండలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా**

హనుమకొండ , జులై 09, మేజర్ న్యూస్ సూర్య కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి,టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ ర్యాలీ, ధర్నాలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, నాయకులు బండి పర్వతాలు, ఎండి ఉస్మాన్ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లి రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

నర్సంపేట జూలై 9 మేజర్ (న్యూస్) సూర్య వరంగల్ జిల్లా



ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామం, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ పి ఏ సీస్ చైర్మన్ , మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు, సోదరుడు భాస్కర్ రావు, తండ్రి కీ, శే, తక్కళ్లపెల్లి ఆగారావు, గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందటంతో సమాచారం తెలుసుకొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు డా, దనసరి అనసూయ (సీతక్క ) స్వగృహంకు విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు , అనంతరం తండ్రి చిత్రపటానికి పూలతో నివాళి అర్పించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ శ్రేణులు, కొత్తగూడ కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ పుల్స పుష్పలత శ్రీనివాస్,మాజీ ఎంపీపీ విజయ రూప్ సింగ్, వీరితో పాటు కాంగ్రేస్ పార్టీ అశోక్ నగర్,గ్రామ అగ్ర నాయకులు,జాడి అచ్యుతం,ఎల్ది శ్రీనివాస్, పొనుగోటి ప్రవీణ్, జాడి వెంకటేష్,కొట్టెం నర్సయ్య,వేంశేటి రత్నసాగర్,బుర్ర మురళి, గోనెల మురళి, ఆఫ్జల్, కదురు సారయ్య, బొంపెల్లి అనిల్, జాడి కిరణ్, సార సాంబయ్య, జాడి శ్రీను, మక్క వినోద్, కూస మునెందర్, పోలు రమేష్, పెండ్లి రాజు, గుండ్ల యాకయ్య, మక్క దేవేందర్, కదురు సమ్మయ్య,వాసం పైడి, అలవాల రమేష్,గోనెల నారాయణ,బెజ్జంకి రవి,కుస యుగేందర్,అలవాల సురేందర్, పడిదల సురేందర్, రాజిరెడ్డి,మోహన్, గాలి మల్లయ్య,భూక్య వీరన్న, బానోత్ మల్లేష్,శివరాత్రి యాకన్న, కుంచం జంపయ్య, అలకుంట రాజు, నడిపెల్లి భరత్, సంపత్ రావు, నూకల వీరయ్య , సుంకరబోయిన రవి, దొడ్డ కిరణ్, నాంపెల్లి మహేష్, గట్టి రవి, వజ్జ శ్రవణ్, ఇర్ప లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను పరిశీలించిన డి డి ఎన్ త్రిసభ్య కమిటీ సభ్యులు



పాలకుర్తి జూలై 09 మేజర్ న్యూస్ (సూర్య) ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేయడానికి త్రి సభ్య కమిటీ సభ్యులు పాలకుర్తి మండలంలోని వల్మిడి, మంచుప్పుల, ఎల్లరాయిని తొర్రూరు లో ఆలయాలను బుధవారం పరిశీలించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదా య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జనగామ జిల్లాలోని 45 దేవాలయాలు ధూప దీప నైవేద నైవేద్యం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆలయాలను పరిశీలించి ఉన్నతాధికారు లకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవగిరి అనిల్ కుమార్, త్రిపురారి మనోహర్ పాల్గొన్నారు.

# బోర్ల క్రింద పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి...





**మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ల**

**ప్రత్యామ్నాయ పంటల సాగు**

**ఆయిల్ పామ్ సాగు**

**ఒక ఎకరానికి పది టన్నులు దిగుబడి...**

**ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం**

**ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా**

మహబూబాబాద్, జూలై.09 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 200 (రెండు) వందల ఎకరాలలో అన్ని మండలాలలో గురువారం ఆయిల్ పామ్ మొక్కలు నాటే ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా ప్రోగ్రామ్ ను నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ ఆధికారి జినుగు మరియన్న బుధవారం ఒక ప్రకటనలో తెలుపుతూ రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు ఎందుకంటే ఆయిల్ పామ్ వలన ఎకరానికి నూనె రూపంలో రెండు వేల (2000) కిలోలు దిగుబడి వస్తుందని, సంప్రదాయ నూనె గింజల పంటల ద్వారా ఎకరానికి 250 కిలోల నూనె రూపంలో దిగుబడి వస్తుందని, ప్రతి మనిషి రోజుకి ఆహారంలో వంట నూనెను 25 గ్రాములు ఉపయోగిస్తారు. అలా సాలీనా ఒక మనిషికి10 నుండి 12 కేజీల వంటనూనె అవసరం కావున దేశీయంగా ఉత్పత్తి డిమాండుకు తగ్గట్టు లేదు కనుక, విదేశాల నుంచి వంట నూనెను ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి ప్రతి ఏటా దిగుమతి చేసుకుంటుందని, కనుక వంట నూనెల ఉత్పత్తి పెంచే క్రమంలో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపై, బిందు సేద్యంపై, అంతర పంటల సాగుపై, యాజమాన్యానికి రూ. 50,000/- రూపాయలు రాయితీ ప్రోత్సాహాలు అందిస్తుందని అన్నారు.వరి మొదలైన పంటల వలన ఇబ్బందులు- ఆయిల్ పామ్ పంట వలన లాభాలుఅకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. మార్కెట్ లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నవి. వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తిన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కవ.అలాగే బస్తాల బస్తాలు రసాయన ఎరువులు, కలుపు మందులు,పురుగు మందులు ఎక్కువగా వాడతారు. ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గును. ఆయిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన ఎలాంటి నష్టం జరగదు. ఈ పంటకు చీడపీడల బెడద చాలతక్కువ. కోతులు, కుక్కలు,దొంగల బెడద లేదు.రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధర కలిగిన పంట.ఆయిల్ పామ్ తోటలను 5 ఎకరాలకు భార్య, భర్తలు కలిసి చూసుకోవచ్చు. కూలీలు అవసరం లేదు. పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ. తద్వారా మేలైన వాతావరణం, కాలుష్య రహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం మొదలైనవి పెరుగుతయాన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో యాత్ర బస్సులు..



మహబూబాబాద్ జూలై 9 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ డిపో నుండి 13 జులై 2025న టీజీఎస్ ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీ లో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు కు 40 సీట్ల డీలక్స్ బస్సు రాత్రి 11 గంటలకు వెళ్ళుటకు సిద్ధంగా ఉంది.ఈ బస్సు 13 జులై 2025 న పంచారామాలకు (అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట)చేరుకుని 15 జూలై 25 న తిరిగి మహబూబాబాద్ చేరుకుంటుంది. అందుకుగాను ఒక్కొక్కరికి 1700/ చార్జీల నిమిత్తము, మల్లూరు, బొగత జలపాతం ,లక్నవరం, రామప్ప ఒక్కరోజు టూర్ కొరకు ఎక్ప్రెస్ బస్సు 13 జులై 25 న ఉదయం ఐదు గంటలకు బయలుదేరుతుందని డిపో మేనేజర్ ఆయన తెలిపారు. అందుకుగాను ఒక్కొక్కరికి 700/- రూపాయలు చార్జీల నిమిత్తముఅవుతుందని, బుకింగ్ కొరకు యం.డి.నబి బుకింగ్ ఇంచార్జ 9948214022 నెంబర్ కు ఫోన్ పే, డైరెక్ట్ గా కలిసి సీట్లు బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్

### సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసిన కార్మికులు






పాలకుర్తి జూలై 09 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలను అవలంబిస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాచర్ల సారయ్య. ఏవోఐ రాష్ట్ర నాయకులు సోమా అశోక్ బాబు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్ మండిపడ్డారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుడివాడ సెంటర్ నుండి రాజీవ్ సెంటర్ వరకు ర్యాలీ తీసి అనంతరం రాజీవ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల హక్కుల ను కాల రాస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడులు కనుక అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందన్నారు. అలాగే సమ్మె చేసే హక్కు లేకుండా పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులు ఐక్యంగా పోరాటం నిర్వహించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికు ఉద్యమంపై దాడి చేస్తుందని మండిపడ్డారు. ఒకవైపున ధరలు ఆకాశాన్ని అందుతాయి మరోవైపున కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్న అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని. ఉపాధి హామీని నిర్వేదం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీలత,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు వై ఉపేంద్ర, పెంతల బిక్షం, ఏ గీత, బి శోభా, జి భాగ్యలక్ష్మి, జె శోభ, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు పసలాది శోభ,జై కల్పన, వి సరిత, జి ప్రమీల, సప్న, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కుక్కల సోమన్న, పరంజ్యోతి, అమాలి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అంబటి సోమయ్య, ఈయన గతల సమ్మయ్య, జి పరశురాములు, తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎడ్ల బిక్షపతి, నరసయ్య, ప్రశాంతు, పెండ్లి భాస్కర్ రెడ్డి, లతోపాటు వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం




### -% ఏకశిల పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీలో పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

హనుమకొండ, జూలై 09, మేజర్ న్యూస్, సూర్యదేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు టీవీ రాజు ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 29 చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తేవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తునందున దానికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి, జర్నలిస్ట్ ల ఐక్యతను చాటుకున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధంచాలని డిమాండ్ చేశారు. బుధవారం రోజున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు టీవీ రాజు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య అన్నారు. ఈ ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, కోశాధికారి ఇసంపల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మరుపట్ల శంకర్, పశ్చిమ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు గిరెడ్డి అనిల్ కార్యదర్శి దామెర వెంకటేష్, కోశాధికారి హుస్సేన్ నాయక్ సంపత్ రెడ్డి, కిరణ్, సుమన్, అంకేశ్వరపు రాజేందర్, ఆర్. అశోక్, ఎండి బస్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికాంబలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు.




### -కేక్ కట్ చేసి అన్నదానం, పండ్ల పంపిణీ.

హనుమకొండ, జూలై 09, మేజర్ న్యూస్ సూర్య,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీతక్క ఉద్యమ సహచరులు కంకణాల విజయ సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ విశిష్ట అతిథిగా హాజరై నారు. ఈ సందర్భంగా కేంద్రంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం, చేసి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సీతక్క ఉద్యమ ప్రస్థానం, రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ, కరోనా కాలంలో ఏజెన్సీ ప్రజలను ఆదుకున్న తీరును తదితర అంశాలను వివరించారు. ఉద్యమంలో నాడు అడవిలో ఆయుధం పట్టుకొని ముందుండి నడిచి పేదల కోసం భూస్వాములు పై పోరాడిన సీతక్క ప్రస్తుతం రాజ్యాంగబద్ధంగా పదవులు పొంది ప్రజల మద్దతుతో మంత్రిగా ఎదిగి ప్రజాసేవకుఅంకితమయ్యారని కొనియాడారు. రానున్న రోజుల్లో సీతక్క మరిన్ని మంచి శిఖరాలు అధిరోహించాలని పేదల పక్షాన పోరాడుతూ ఉండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం సాధించాలని ఆకాంక్షించారు. సీతక్క ఉద్యమ కాలంలో పోరాటంతో పాటు కరోనా మహమ్మారి మీద కూడా అలుపెరుగని పోరాటం చేసిందన్నారు ఆ కాలంలో మారుమూల గిరిజన గుడాలకు తన స్వహస్తాలతో మోసుకెళ్లి దాన్యం వస్తువులు అందించిందని గుర్తు చేశారు ఆ సేవే ఆమెను మంత్రిని చేసిందని అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలతో ప్రజల మధ్య నిలవాలి అన్నారు ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు కంకణాల విజయ సంతోషం దంపతులు మాట్లాడుతూ సీతక్క ఉద్యమ కాలం నుంచి ఇప్పటివరకు ఒకే రకమైన మనస్తత్వంతో లక్ష్యసాధన ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు సీతక్క పొందుతున్నారని అన్నారు. అనునిత్యం పేదలు పీడిత వర్గాల గురించే సీతక్క ఆలోచిస్తుందన్నారు. తను ఎన్ని పదవులు అధిరోహించిన నాటి నుంచి నేటి వరకు ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తుందని,తనతో నడిచిన ఏ ఒక్కరిని మరిచిపోకుండా పేరుపేరునా గుర్తుంచుకుంటుందని తెలిపారు ప్రతి ఒక్కరికి ఆపద కాలంలో ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు రానున్న రోజుల్లో మరిన్ని మంచి అవకాశాలు సీతక్కకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం,విజయ సంతోష్ కుటుంబ సభ్యులు సి హెచ్ కృష్ణ, సృజన, కే.శ్రీజిత, చిన్నారి తక్షీ, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల తదితరులు పాల్గొన్నారు.

## మా లీడర్ నీ వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్.

### -బిఆర్ఎస్ నాయకులకు వార్నింగ్ ఇచ్చిన భూక్యా ప్రవీణ్ నాయక్....



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 9.పాలనాపరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పు లేదని వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సాప్ లలో చెక్కర్లు కొడుతూ మా నాయకుడి మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్,రాము నాయక్,సుధాకర్ నాయక్,రవి నాయక్ హెచ్చరించారు.బుధవారం కోదండరామ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకు నీరు తీసుకువచ్చేందుకు ఏమి చేశారని నీ డిపిఆర్ ఎక్కడ పెట్టావని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ను ప్రశ్నించారు.సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బయ్యారం మండల అభివృద్ధికి సుమారుగా 30 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో నడిపిస్తున్నారని తెలిపారు.దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చేందుకు స్థానిక ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రిని ఇతర ముఖ్య శాకల మంత్రులను కలుస్తూ వినతి పత్రాలు ఇస్తున్నామని,రాబోయే రోజుల్లో బయ్యారం చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించేందుకు కృషి చేస్తున్నామని, రైతులకు రెండు పంటలు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం అని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలితే ఇకనుండి సహించేది లేదని మీరు పద్ధతి మార్చుకొని మెలగాలని లేనియెడల తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడ రమేష్, ఉపేందర్,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## తెలంగాణపై కక్ష కట్టిన కేంద్ర ప్రభుత్వం

### - యూరియా కేటాయింపులో తెలంగాణకు అన్యాయం
### - బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక కేటాయింపు
### - తెలంగాణలో బిజెపి ఎంపీలు ఉన్నారా ?
### - ఐవైసీ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్



కమలాపూర్ జూలై 09 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి పాత్ర పోషిస్తుందని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు అవసరమైన యూరియా మొత్తాన్ని కేటాయించకుండా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కోత విధిస్తూ బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. 2025 ఖరీఫ్ సీజన్లో తెలంగాణకు కేటాయించిన యూరియా కేవలం 30,000 వేల టన్నులు కేటాయించి గతేడాది కంటే 45 శాతం తగ్గించి తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ ఎఫ్ సి ఎల్ ఉత్పత్తి చేసిన యూరియా కూడా తెలంగాణకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడానికి తీవ్రంగా ఖండించారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లో తయారైన యూరియాను మొదటగా తెలంగాణకే కేటాయించాలని, గతంలో ఇచ్చిన విధంగానే యూరియా కేటాయింపులను వెంటనే పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతున్న తెలంగాణ నుండి పార్లమెంటు సభ్యులుగా ఉన్న బిజెపి లీడర్లు ఒక్కరు కూడా నోరు మెదపడం లేదని అన్నారు. మొదటి నుండి తెలంగాణ పై కేంద్ర సర్కార్ పథకాల లో,నిధుల కేటాయింపులో మొండి చేయి చూపుతుందని ఆరోపించారు. తెలంగాణ బిజెపి ఎంపీలు నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి పథకం



### పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
### ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జులై 09, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 4,030 మందికి 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేశామన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 1994 మందికి 6 కోట్ల 39 లక్షల 33 వేల రూపాయలను అందించామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అన్నారు.అభివృద్ధి సంక్షేమమే ప్రథమ బాధ్యతగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం ప్రకటనలకే పరిమితమైనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా, ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తున్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచామని,సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెడుతున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ,రైతు భరోసా,రైతు కూలీలకు రైతు భరోసా,సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డులు, అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచె రవికుమార్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు ,ఆత్మకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, ఆత్మకూరు కాంగ్రెస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఉడత రాజేందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి ,మండల సమన్వయ కమిటీ సభ్యులు ముద్దం సాంబయ్య బోరిగం స్వామి ,ఆత్మకూరు దామెర రెండు మండలాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,మాజీ జెడ్పిటిసిలు, మాజీ డైరెక్టర్లు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి-చుక్క రత్నాకర్.



నడికుడ జులై 10 మేజర్ న్యూస్ సూర్య ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నడికూడ మండల ఎమ్మార్వో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ మండల కోఆర్డినేటర్ చుక్క రత్నాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకి ఈ ప్రభుత్వమే ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి, విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువుకోవడానికి వసతులు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతూ చదువు మధ్యలోనే ఆపివేయడం జరుగుతుంది, అని అన్నారు. ప్రభుత్వం ప్రతి పాఠశాలకి ఐదు నుండి పది బస్సులను ఏర్పాటుచేసి ఉదయం విద్యార్థులని ఇంటి దగ్గర నుండి స్కూల్ కి తీసుకువెళ్లాలి, సాయంత్రం స్కూలు నుండి ఇంటిదగ్గర చేరవేయాలి అని కోరారు.ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఇచ్చి సౌకర్యాలను కల్పించి సెమీ రెసిడెన్షియల్ ల ప్రభుత్వ పాఠశాల విద్య వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుస్స తిరుపతి, బొల్లె క్రాంతి రాజ్, దొగ్గల తిరుపతి, బొల్లె అరవింద్, మేకల ప్రవీణ్, తిరుపతి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలి

శాయంపేట, జూలై 9, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం పని భద్రత కల్పించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్మల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్ సి భవనంలో మధ్యాహ్న భోజన మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ తో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ గడ్డం బిక్షపతికి అందజేశారు.ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత, కనీస వేతనం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న వారికి సరైన వేతనాన్ని అందజేయాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తున్నానని కానీ ఇంతవరకు ఎలాంటి పని భద్రత ప్రభుత్వం కల్పించడం లేదని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా తమ కష్టాలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పనిభద్రత, కనీస వేతనం, ప్రమాద బీమా, సామాజిక




భద్రత, పెన్షన్ లను కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పైన నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికురాలు దాసరి దేవి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.